

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం , 03 ఫిబ్రవరి 2026

పేజీలు 13



## రాష్ట్రానికి నిధుల క్రెడిట్
# ముఖ్యమంత్రి చంద్రబాబుదే!

- తరచూ ఢిల్లీ వెళ్లి నిధులు రాబట్టిన సీఎం చంద్రబాబు
- నిర్మలమ్మ బడ్జెట్ భేష్
- షీ మార్ట్స్ ఏర్పాటుతో గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పన

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో రాష్ట్రానికి ప్రాధాన్యమిస్తూ నిధులు కేటాయింపు క్రెడిట్ అంతా ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. బడ్జెట్ లో ఏపీకి ప్రాధాన్యంపై తరుచూ ఢిల్లీ వెళ్లి పీఎం నరేంద్రమోడిని, ఇతర కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు రాబట్టారన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాల వారికి అనుకూల మైనదని కొనియాడారు. ముఖ్యంగా ఉద్యోగులకు ఆదాయ పన్ను శాతం స్లాబ్ రేటు పెంపుదల ఎంతో మేలు కలుగుతోందన్నారు. పెనుగొండ లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తొమ్మిదో పర్యాయం బడ్జెట్ ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు.


2

సోమందేపల్లి, మేజర్ న్యూస్



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

- కేంద్ర బడ్జెట్ లో ఏపీకి ప్రాధాన్యం
- చేనేత, జౌళి రంగానికి ఎంతో మేలు
- రాయలసీమలోనూ 'బుల్లెట్' పరుగులు
- జిల్లాకో బాలికాహాస్టల్ ఏర్పాటు నిర్ణయంపై మంత్రి సవిత హర్షం



### రెవెన్యూ సమస్యల పరిష్కారానికి
## అధిక ప్రాధాన్యత ఇస్తాం..
### కలెక్టర్ శ్యామ్ ప్రసాద్..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల యొక్క రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజల నుంచి దాదాపు 70% వరకు రెవెన్యూ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ప్రతినెల ఒక వారం కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ నిర్వహించడం జరుగుతుందని, మిగిలిన మూడు వారాలు ఆర్డిఓ కార్యాలయాల పరిధిలో జరుగుతాయన్నారు. జనవరి 4వ తేదీ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ క్లినిక్ లో దాదాపు 776 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో 300 వరకు పరిష్కరించడం జరిగిందన్నారు. బ్యూటిషన్ కరెక్షన్ అడంగల్ కరెక్షన్, ఆర్ఓఆర్, అసైన్మెంట్ పట్టాలు, చుక్కల భూములు, రీ సర్వే, సబ్ డివిజన్ సమస్యలు వస్తున్నాయన్నారు. రెవెన్యూ సమస్యలు ఎక్కువగా మిగతా 2లో



## నా శ్వాస ఉన్నంత వరకు దుర్గం ప్రజలతోనే ఉంటా

- అరాచకాలకు నిలయం వైసిపి పార్టీ
- ప్రజలను పక్కదారి పట్టించేందుకే జగన్, అంబటి రాంబాబు డ్రామా
- ప్రజల కోసం ప్రతిపక్షాలు పనిచేయాలి
- వైసీపీ పార్టీ ప్రతిపక్ష హోదా కోల్పోయిన బుద్ధి రాలే
- కులాల మధ్య చిచ్చు పెట్టేది వైసీపీ జగన్ పార్టీ నే
- ఎంపీగా ఉన్న కాల్వ శ్రీనివాసులు నిధులు తెచ్చి జిల్లాని అభివృద్ధి చేశారు
- మాజీ ఎంపీ రంగయ్య చదువుకున్న సంస్కారం లేదు - ఎమ్మెల్యే సురేంద్రబాబు

08




## తప్పు ఒకరిది..
# శిక్ష మరొకరికి..

### ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఇష్టా రాజ్యం

- అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలలో భాగంగా అమాయకుడికి శిక్ష
- మెడికల్ కళాశాల ఉన్నతాధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైనం

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ల్యాబ్ టెక్నీషియన్ల వ్యవహారం ప్రస్తుతం తీవ్ర చర్చనీ అంశంగా మారింది. ల్యాబ్ టెక్నీషియన్ వ్యవహారాలలో భారీ అవినీతికి వారి నుంచి వసూళ్లకు పాల్పడిన వైనం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యింది.

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

ఈ నేపథ్యంలో ఇందులో పూర్తి భాగస్వామ్యంగా ఉన్న వారిని పక్కనపెట్టి ఇతరులను ఇందులో బలి పశువులను చేశారంటూ తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. సాధారణంగా ఆరోపణలు ఎదుర్కొనే వారిని సర్వీసు నుంచి తొలగించడం లేదా అతనిని సస్పెండ్ చేయడం వంటి నిర్ణయాలతో చర్యలకు ఉపక్రమిస్తారు. కానీ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో దీనికి భిన్నంగా కనీసం ఈ వ్యవహారంలో ఎలాంటి సంబంధం లేని వ్యక్తిని ఇందులో భాగస్వామి అంటూ అతనిపై బదిలీ వేటు వేశారు. ఈ అంశంపై తీవ్ర దుమారం రేపుతోంది. ఏకంగా ప్రజాప్రతినిధులు కూడా చెప్పిన వినని పరిస్థితి నెలకొని ఉందని దీనిపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ మెడికల్ కళాశాల వ్యవహారం రోజురోజుకు తీవ్ర దుమారంగా మారింది. ఇక్కడి ఉన్నతాధికారి తీరు అత్యంత అఘమ్యాగోచరంగా మారిందని దీనివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. కనీసం ఇందులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం బదిలీ మిగతా 3లో




## బాల్యవివాహ విముక్తి రథయాత్ర వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి,జిల్లాలో బాల్యవివాహ వ్యవస్థను నిర్మూలయించాలన్న సంకల్ప తో రెడ్స్ సంస్థ, శక్తి టీం ఆధ్వర్యంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వారి సహకారం తో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ చేతుల మీదుగా బాల్యవివాహ విముక్తి రథయాత్ర ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వలన బాల్య వివాహాలు పై అవగాహన కల్పించడంతోపాటు వాటిని తగ్గించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రెడ్స్ డైరెక్టర్ భానుజా మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టాలనే ఉద్దేశం తో సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి కదిరి డివిజన్ నందు రథ యాత్ర చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో శక్తీ టీం, రెడ్స్ సిబ్బంది అనిత, ఎల్లప్ప,తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా పన్నుల వసూలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలో 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఇంటి పన్నులు , నాన్ టాక్స్ లు వసూలు పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్ ఆధ్వర్యంలో సోమవారం మూడు టీం లుగా ఏర్పడి .. ప్రజల ఇళ్ల వద్దకు, దుకాణదారుల వద్దకు వెళ్లి పన్నులు వసూలు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలు, వాణిజ్య దుకాణాదారులు అందరూ నిర్దేశిత పన్నులను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని వర్ల శంకర్ కోరారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ సమస్యల పరిష్కారానికి

## అధిక ప్రాధాన్యత ఇస్తాం..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆన్లైన్ విధానంలో ఉంటాయని వాడిని దృష్టిలో ఉంచుకొని డివిజన్ కు ఒక సర్వీస్ ఏర్పాటు చేసి డిజిటల్ రిజిస్టర్ ను నియమిస్తున్నామన్నారు. కలెక్టర్ స్థాయిలో భూ బదలాయింపులు మినహా మిగతా అన్ని సమస్యల ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయాలలో పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు. దీనివల్ల ప్రజలకు వేగంగా సర్వీసులు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్యానల్ అడ్వకేట్స్, లీగల్ సర్వీసెస్ అథారిటీస్ ను కలెక్టర్ కార్యాలయంలో అందుబాటులో ఉంచామన్నారు.

## ఎమ్మెల్యే సురేంద్రబాబును కలిసిన వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:: రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ గడుపుటి నారాయణస్వామి పట్టణం లోనే ప్రజా వేదికలో ఎమ్మెల్యే సురేంద్రబాబును కలిసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా.. నారాయణస్వామి మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే సురేంద్రబాబు శక్తివంచనీయ లేకుండా కృషి చేస్తున్నారని, రాష్ట్రం కళ్యాణదుర్గం వైపు చూస్తుందని ఆయన కొనియాడారు. అనంతరం నారాయణస్వామిని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఘనసన్మానం చేశారు.

## భక్తిశ్రద్ధలతో అక్కమ్మ పరస

### - వేలాదిగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్న భక్తులు





అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం రాచాను పల్లి గ్రామ సమీపంలో ఏటిగడ్డన వెలిసిన అక్కమ్మ అమ్మవారి పరస మహోత్సవం ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిసింది. ఉదయం నుంచి చుట్టుపక్కల తో పాటు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి అక్కమ్మ అమ్మవారిని దర్శించుకుని.. టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పరుష సందర్భంగా బొమ్మలు, టెంకాయలు, తినుబండారాల అంగళ్లు .. వేలాది మంది ప్రజలతో కిటకిటలాడాయి. పరుష సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు. దాతల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదనం, మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

### పవిత్రమైన తిరుమల లడ్డు పై

## అసత్య ఆరోపణలు టిడిపి ఆపాలి...

**ఆధారాలు లేవు రాజకీయ లబ్దం కోసం అసత్య ప్రసారం టిడిపి...**

**కూటమి నాయకులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు వైసిపి నాయకులు**



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: హిందువుల ఆరాధ దేవుడైన తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డుపై అసత్య ఆరోపణలు కూటమి ప్రభుత్వం ఆపాలని వైసీపీ కన్వీనర్లు గోళ్ళ సూరి, సుధీర్, పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎర్రంపల్లి కృష్ణమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, కౌన్సిలర్లు లక్ష్మన్న పరమేశ్వరప్ప, మురళి గాజుల అంజి, గాజులు గంగాధర్ రాము పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ హరినాథ్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ.... పవిత్రమైన తిరుమల లడ్డుపై కూటమి నాయకులు నిరాధారమైన ఆధారాలు లేకపోయినా, వైసీపీ నాయకుల పై తప్పుడు ప్రచారాలు చేయడం తగుదని, ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కూటమి ప్రభుత్వం నాయకులపై వైసీపీ నాయకులు మండిపడ్డారు. పవిత్రమైన తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు చేప నూనె తదితర కెమికల్స్ కలిసాయని, ఆధారాలు లేకపోయినా,ఎలా ప్రచారాలు చేస్తారంటూ వారు మండిపడ్డారు. తెలుగుదేశం ఉనికిని కాపాడుకోవడం కోసం ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని, ఈ ప్రచారాల వల్ల కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని వారు మండిపడ్డారు. వైసీపీపై అసత్య ప్రచారాలు చేసే కూటమి నాయకులపై చట్టపరమైన క్రిమినల్ కేసులు పెట్టి శిక్షించాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు.

### మా నాయకుడి గురించి

## మాట్లాడే స్థాయి కాదు నీది..

### ఖబర్దార్ అంబటి రాంబాబు..



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : 40 ఏళ్ల రాజకీయ అనుభవం కల వ్యక్తి, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో నిలిచిన మహ నీయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే స్థాయి నీది కాదు. ఇంకోసారి మా నాయకుడి గురించి మాట్లాడితే ఖబడ్దార్ అంటూ టిడిపి నాయకులు ఫైర్ అయ్యారు. గుమ్మగట్ట టిడిపి మండల కన్వీనర్ కాలువ సన్నన్న ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కాలువ సన్నన్న మాట్లాడుతూ మా నాయకుడు గురించి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి అయిన అంబటి రాంబాబు సంస్కారం ఎక్కడ పాతరేశారు? రాజకీయాల్లో విమర్శలు ఉండాలి కానీ, వయసుకి.. పదవికి గౌరవం ఇవ్వలేని స్థాయికి దిగజారి పోవడమే నానువ్వ నేర్చుకున్న రాజకీయం? 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం గల వ్యక్తి మా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాంటి పెద్దాయన తల్లిని ఉద్దేశించి మీరు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి. రాజకీయంగా విమర్శించే దమ్ము లేక, కన్నతల్లిని లాగడం మీ అనాగరికతకు పరాకాష్ట. ముఖ్యమంత్రిని పట్టుకుని "ల "కారంతో నోటికొచ్చినట్టు దూషించడమే మీ పార్టీ సంస్కృతిగా మారిపోయిందా?, మీ వయసు ఎంత? మీరు మాట్లాడే భాషఏంటి?అసలు మీరు ప్రజా ప్రతినిధిగా పనిచే శారంటే జనం ఆశ్చర్యపోతు న్నారు. రాజకీయం అంటే కేవలం బూతులు మాట్లాడటం, ఎదుటివారి కుటుంబాలను రోడ్డు పైకి లాగ డమేనా? మాజీ మంత్రి హోదాలో ఉండి ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. ప్రజలు అంతా గమనిస్తున్నారు, త్వరలోనే రాష్ట్రం నుండి తరిమి తరిమి వెళ్ళగొడ తారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.







### Unified ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్లో

## ప్రతిభ చాటిన ఇన్ఫినిటి విద్యార్థులు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం హౌసింగ్ బోర్డు, ఆదర్శ నగర్ ఇన్ఫినిటి పాఠశాల లో యూనిఫైడ్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ వారిచే నిర్వహించబడిన ఇంగ్లీష్ పరీక్ష లో జాతీయ స్థాయి 6వ ర్యాంకు అహనా 4 వ తరగతి లో ఉత్తమ ప్రతిభను కనబరచింది. అటు రాష్ట్రస్థాయి లో కూడా 5 ర్యాంకులు కైవసం చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు. ఈ సందర్భం గా ర్యాంకులు సాధించిన విద్యార్థులను మెడల్స్,సర్టిఫికెట్లుతో ప్రోత్సహించటం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.రాజేశ్వరి, కో ఆర్డినేటర్ శ్రీ రామ్మోహన్ రెడ్డి, యుఐఈఓ ఇన్చార్జ్ రేష్మ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి నిధుల క్రెడిట్ ముఖ్యమంత్రి చంద్రబాబుదే!!

▸▸ మొదటి పేజీ తరువాయి

బడ్జెట్ లో బాలికా విద్యకు, వ్యవసాయానికి, చేనేత, జౌళి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రతి జిల్లాలో బాలికల హాస్టల్ ఏర్పాటు చేయడానికి కేంద్రం నిర్ణయించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ హాస్టల్ ఏర్పాటుతో బాలికా విద్యాభివృద్ధికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. రూ.12 లక్షల వరకూ ఆదాయ పన్ను మినహాయింపు, స్టాండర్డ్ డిడక్షన్ రూ.75 వేల వరకు పెంపుదలతో ఉద్యోగులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. సామాన్య ఉద్యోగికి సైతం రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకూ లబ్ధి పొందుతుందన్నారు. గ్రామీణ మహిళల సాధికారతతో పాటు స్థానిక ఉత్పత్తులకు డిమాండ్ కలిగేలా మండల స్థాయిలో షీ మార్ట్స్ ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. షీ మార్ట్స్ వల్ల గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పనతో ఆర్థిక భరోసా కలుగుతుందని మంత్రి సవిత ఆనందం వ్యక్తం చేశారు.

**నిధుల రాక క్రెడిట్ సీఎంచంద్రబాబుదే...** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. బడ్జెట్ కు ముందు ఎన్నో పర్యాయాలు ఢిల్లీ వెళ్లి పీఎం నరేంద్రమోడిని, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను, ఇతర కేంద్ర మంత్రులను కలిశారన్నారు. సీఎం కృషి ఫలితమే బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ఏపీకి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ. 500 కోట్లు, రహదారులు, వంతెనల నిర్మాణానికి రూ.రూ.350 కోట్లు, తాగు, మురుగునీటి నిర్వహణకు రూ.800 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.3,320 కోట్లు, రాజధాని అమరావతికి రూ.1,128.91 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు.రాష్ట్రానికి నిధులు రాబట్టడం వెనుక సీఎం చంద్రబాబు ఎంతో కృషి ఉందని, ఈ క్రెడిట్ అంతా ఆయనదేనని మంత్రి సవిత తెలిపారు.

**చేనేత, జౌళి రంగానికి ఎంతో మేలు :** బడ్జెట్ లో చేనేత, జౌళి రంగానికి పెద్దపీట వేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. దేశంలో కొత్తగా మెగా టెక్స్టైల్స్ పార్క్లలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారన్నారు.మహాత్మాగాంధీ గ్రామ్ స్వరాజ్ పథకంలో భాగంగా ఖాదీ, హ్యాండ్లూమ్ రంగా లను బలోపేతం చేస్తామన్నారన్నారు. దేశ వ్యాప్తంగా మెగా టెక్స్ టైల్స్ పార్కుల ఏర్పాటులో భాగంగా రాష్ట్రంలో ధర్మవరం, పిఠాపురం, మంగళ గిరి పార్కుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందనున్నాయన్నారు. వాటితో రాష్ట్రం లో మరిన్ని టెక్స్ టైల్స్ పార్కులు, మెగా క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వెన్ను దన్నుగా నిలుస్తోందన్నారు. చేనేతలకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్ అందజేస్తున్నామన్నారు. రాబోయే ఏప్రిల్ ఫస్ట్ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ అందజేయనున్నామన్నారు.

**రాయలసీమలో 'బుల్లెట్' పరుగులు**: రాయలసీమలో బుల్లెట్ ట్రైన్లు పరుగులు తీయనున్నాయని మంత్రి సవిత వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశ వ్యాప్తంగా ఏడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు ఏర్పాటు చేయనుందని, వాటిలో మూడు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్లనున్నాయని తెలిపారు. రాయలసీమలో బుల్లెట్ ట్రైన్లు ఆగేలా దుద్దేబండ, హిందూపురంలో స్టేషన్లను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుందన్నారు. బుల్లెట్ ట్రైన్ల రాకపోకలతో రాయలసీమకు ఎంతో మేలు కలుగుతుందని, యువతకు, ఉద్యో గులకు, వ్యాపారు లకు మరింత లబ్ధి కలుగనుందని తెలిపారు. రహదారుల అభివృద్ధిలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లాలో రూ.270 కోట్లతో సోమందేపల్లి-తూముకుంట నుంచి నాలుగు రహదారుల లైన్ల ఏర్పాటుకు కేంద్రం నిర్ణయించిందన్నారు. వికసిత్ భారత్ -2047 లక్ష్య సాధనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని మంత్రి సవిత తెలిపారు.

## రైల్వే కార్మిక సమస్యలపై మజ్దూర్ యూనియన్ పోరుబాట..

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే కార్మిక సమస్యలను యాజమాన్యం పరిష్కరించని పక్షంలో కార్మికోద్యోమాన్ని ఉధృతం చేస్తామని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి ఎస్. విజయకుమార్ ఉద్ఘాటించారు. అఖిలభారత రైల్వే కార్మిక సమాఖ్య,దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక డి ఆర్ ఎం కార్యాలయం ఎదుట సోమవారం నిర్వహించిన ' జాతీయ డిమాండ్స్ డే' ను కార్మికులు పాటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈఏడాది జనవరి 01 నుండి కేంద్ర 8వ వేతన సంఘ సిఫార్సులను రైల్వే సిబ్బందికి, పెన్షనర్లకు వర్తింప చేయాలని, రైల్వేలో అత్యంత కీలకమైన ట్రాక్ మెన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, 2024 జనవరి 01 నుండి కరువు భత్యం 50 శాతం అధిగమించినందున లోకో పైలట్ లకు,టి ఎం ఆర్ ల మైలేజ్ అలవెన్సును పెంచాలని, రన్నింగ్ సిబ్బందికి సంబంధించిన 70 శాతం రన్నింగ్ అలవెన్సును ఆదాయపుపన్ను నుండి మినహాయించాలని, లోకోమోటివ్,ట్రాఫిక్ విభాగాల రన్నింగ్ సిబ్బందికి కొత్తగా రూ.4,600లు, రూ.4,800 ల గ్రేడ్ పే స్కేల్స్ ను ప్రవేశపెట్టాలని, రైల్వే సిబ్బంది తల్లిదండ్రుల వయస్సును



పరిగణనలోకి తీసుకుని వారి గౌరవార్ధం వైద్యం (మెడికల్), ప్రివిలేజ్ పాసుల సదుపాయాలను మానవతా దృక్పథంతో ఆలోచించి కల్పించాలని, పెరుగుతున్న సర్వీసులకు అణుగుణంగా సిబ్బంది సంఖ్యను కూడా పెంచాలని, ప్రతి గ్రూప్ సి,డి సిబ్బందికి సీలింగ్ తో పరిమితి లేకుండా ఉత్పాదకతతో ముడిపడిన బోనస్ ను చెల్లించవలసిన బాధ్యత రైల్వే యాజమాన్యం పై ఉందన్నారు.కార్యక్రమంలో అఖిల భారత రైల్వే పెన్షనర్ల సంక్షేమ సమాఖ్య డివిజనల్ కార్యదర్శి యస్.మస్తాన్ వలీ, మజ్దూర్ యూనియన్ డివిజనల్ కోశాధికారి కె. శ్రీనివాస శర్మ, సహాయ కార్యదర్శులు శ్రీనివాసులు, అశ్విని,స్థానిక బ్రాంచిలకు చెందిన ఎస్ ఎం బాషా,రాజశేఖర్,బాబు, జాఫర్ ఖాన్, జీ ఎం బాషా, మునీర్ బాషా,రూప్లా నాయక్, సుధాకర్, శివాజీ,రాజు అధిక సంఖ్యలో రైల్వే కార్మికులు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన ఎస్సీ, ఎస్టీ ప్రజా సమాఖ్య,



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ ఎస్సై నబి రసూల్ నుఎస్సీ ఎస్టీ ప్రజా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకె రమేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమేష్, సర్పంచ్ ముక్కన్న ముక్కన్న, రామాంజనేయులు, వీరాంజనేయులు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం పరిశీలన



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు తహసిల్దార్ కేటాయించిన స్థలాన్ని ఎస్సీ, ఎస్టీ ప్రజా సమైక్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే రమేష్ మాట్లాడుతూ త్వరలోనే బొమ్మనహాళ్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సర్పంచ్ ముక్కన్న, నాగరాజు, వీరాంజనేయులు, రామాంజనేయులు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ లో అర్జీలు స్వీకరించిన : రీ సర్వే డిటి,ప్రసాద.



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రం లోని మండల తాసిల్దార్ కార్యాలయము నందు మండల ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యం లో ప్రజా సమస్యల పరిష్కారం గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని అధికారులుసోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజలు వారి సమస్యలపై అర్జీ రూపంలో రైతులు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా రీసర్వ్ డిటి ప్రసాద్ మాట్లాడుతూ. మొత్తం మీద రైతులు ప్రజలు అర్జీలు భూ సమస్యల పైన 8 అర్జీలు ప్రజల నుండి స్వీకరించినట్లు ఆయన విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఏపీఓ పోలేరయ్య, ఏవో శుభకర్, ఏపిఎం దేవేంద్ర, ఎంఈఓ మహమ్మద్ గౌస్,, అంగన్వాడి సూపర్వైజర్ సురేఖ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్, నాగ దివ్య, మత్స్యశాఖ అధికారి పెద్దబాబు నాయక్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ అశోక్ పలు ప్రభుత్వ శాఖ అధికారులు గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ కళ్యాణదుర్గం నూతన కమిటీ ఎన్నిక





అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం డివిజన్ ఏఐటీయూసీ నూతన కమిటీ సమావేశంలో గోపాల్ డివిజనల్ ప్రెసిడెంట్ గా, డి .ఎం. డి .హనీఫ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే దయానంద వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం జరిగింది. జిలాన్ భాష కో ఆప్షన్ నెంబర్ గా నియమితులయ్యారు వీరిని కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ హెచ్ (64 )ఏఐటీయూసీ డిస్కం అదనపు కార్యదర్శి. ఇబ్రహీం. ట్రెజరర్ షమీం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రీజినల్ ట్రైనింగ్ సెంటర్ గా ఎంపిక

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం, ట్రైనింగ్ సెంటర్ గా ఉన్న ఉంతకల్ గ్రామ పంచాయతీలో ఇప్పటివరకు మన జిల్లాలో ఉన్న అధికారులకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. కమిషనర్ లోకల్ ట్రైనింగ్ సెంటర్ నుండి ఇప్పుడు రీజినల్ ట్రైనింగ్ సెంటర్ గా ఎంపిక చేసినందు వలన ఇప్పటి నుంచి జరగబోయే శిక్షణ కార్యక్రమాలకు వేరే జిల్లాల నుండి కూడా జిల్లా అధికారులు శిక్షణకు హాజరవుతారని ఆయన తెలిపారు.

## భక్తాదులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలో అక్కమ్మ పరస మహోత్సవం సందర్భంగా సర్పంచ్ బండి అంజి యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం వేలాదిమంది భక్తాదులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. పాపంపేట పంచాయతీ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి,గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి జి నర్సింహులు హాజరై భక్తాదులకు మజ్జిగ అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి అక్కమ్మ పరుష సందర్భంగా బండ అంజి యాదవ్ భక్తాదులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం ఎంతో హర్షణీయమని, ఇలాంటి సేవ కార్యక్రమం మున్ముందు మరింత చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుభాహన్, వార్డు సభ్యులు హర్ష, రవి, నాగార్జున, రజాక్ ఓబుల్ రెడ్డి, మాధవరెడ్డి, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతో ఒత్తిడి దూరం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం హైదరాబాదు వారిచే ఫిజియోథెరపీ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావు, ఆర్ఐ నగేష్ బాబు పాల్గొనగా, ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ (వైద్యులు) మహేష్ కుమార్, వెంకటరమణ మాట్లాడుతూ ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయాయం చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుంచి బయటపడవచ్చుని తెలిపారు. ప్రతిరోజూ రెవెన్యూ సిబ్బంది చాలా మందితో మాట్లాడుతూ ఉంటా రని, ఈ క్రమంలో చాలా ఒత్తిడితో సతమతమవుతుంటారని. అలాంటప్పుడు ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తే ఒత్తిడికి గురికాకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవిన్యూ సహాయకులు మరియు కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పు ఒకరిది..శిక్ష మరొకరికి..

▸▸ మొదటి పేజీ తరువాయి

వేటు వేసి చేతులు దులుపుకున్నారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా సంబంధిత వ్యవహారాన్ని నడిపిన వారు ఆనాడు వసూళ్లకు పాల్పడి ఆ మొత్తంలో వారికి పెద్ద ఎత్తున ముట్ట చెప్పారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ మెడికల్ కళాశాల వ్యవహారం అత్యంత దౌర్భాగ్యంగా తయారైన నేపథ్యంలో తగిన చొరవతో ఈ వ్యవహారంపై అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

**మొండిపట్టుతో తీవ్ర ఇబ్బందులు :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలో గతంలో ప్రిన్సిపల్ గా వ్యవహరించిన ఓ ప్రబుద్ధుడు ఏకంగా మెడికల్ కళాశాలకు సంబంధించిన వ్యవహారాలలో భారీ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఇక్కడి నుంచి బదిలీ చేశారు. తరువాత వచ్చిన వారు కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. కనీసం ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు దీనిపై తమకు అనుకూలమైన వారిని ఆయా శాఖలకు వేయండి అని అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని తమ శాఖకు కేటాయించవద్దు అని తీవ్రంగా వారు తమ మాటను వినిపిస్తున్నారు. దానిని ఏమాత్రం లెక్కచేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం ద్వారా ఈ అంశం పెద్ద ఎత్తున చర్చనీ అంశంగా మారింది. దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు.

## వ్యవసాయ పరికరాలతో భూమిసాగు చేసుకోండి : డిడిఎం అనురాధ




కుందుర్పి( మేజర్ న్యూస్) వాటర్ షెడ్ ద్వారా అందిస్తున్న వ్యవసాయ పనిముట్లతో రైతులు మంచి వ్యవసాయాన్ని నిర్వహించుకోవాలని వాటర్ షెడ్ జిల్లాఅభివృద్ధి మేనేజర్ అనురాధ పేర్కొన్నారు మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ ఆసీనాబీ ఆథావులా అధ్యక్షతన వాటర్ షేడ్ ఆధ్వర్యంలో వ్యవసాయ పనిముట్లు ప్రారంభ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అభివృద్ధి మేనేజర్ అనురాధతో పాటు అధికారులు రామయ్యశెట్టి పాల్గొని పలురకరాల వ్యవసాయ పనిముట్లను ప్రారంభించారు అనంతరం సూచనలను రైతులకు పలు రకాల సూచనలు అందిం చారు. ఈకార్యక్రమం లో వాటర్ షెడ్ కమిటీ చైర్మన్ తిప్పేస్వామి,ఇంజనీర్ అనిల్ రెడ్డి,ఎస్టిఓ రామకృష్ణ రైతులు, గ్రామప్రజలు పాల్గొన్నారు

## మెకానిక్‌ల యూనియన్ ఏర్పాటు

**మెకానిక్ యూనియన్ అధ్యక్షుడిగా టీ నజీర్, ఉపాధ్యక్షుడిగా రఫీ ఎన్నిక**



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలోని కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న టీఎన్ ట్రాక్టర్ మెకానిక్ గ్యారేజ్ నందు మెకానిక్ లు యూనియన్ ఏర్పాటు చేశారు. టూ వీలర్ మెకానిక్, ఆటో, కార్, వెల్డింగ్ వర్క్, మోటార్ రివైండింగ్ , ఎలక్ట్రీషన్, పంచర్ షాప్ మెకానిక్, తదితర మెకానిక్ లు అందరూ కలిసి యూనియన్ ఏర్పాటు చేసి యూనియన్ అధ్యక్షుడిగా టీ నజీర్, ఉపాధ్యక్షుడిగా రఫీ, సలహాదారులు దామోదర్, రియాజ్, వలి, ట్రెజరర్ గా గోవింద, రిజ్వాన్, నెంబర్లుగా ఫారుక్, బాగేపల్లి విజయ్, బాబావాలి, శంషుల, సాలెహ, రోషన్ వల్లి, ఇషాక్, తదితరులను ఎన్నుకోబడినవారిలో ఉన్నారు.

## బెల్ట్ షాపులలో అధిక ధరలకు మద్యం విక్రయాలు.. పట్టించుకోని ఎక్సైజ్ శాఖ

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : కనేకల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని బొమ్మనహాళ్ మండలంలోని అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలు అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియుల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారు. 99 రూపాయలకు విక్రయించవలసిన చీప్ లిక్కర్ ను 130 నుంచి 150రూపాయలకు విక్రయిస్తున్నారు. 140కు విక్రయించవలసిన అడ్మిరల్ ను 180రూపాయలకు విక్రయిస్తూ మద్యం ప్రియులను దోపిడీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యమును ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులలో అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామాలలో ప్రతి దుకాణాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎమ్మార్పీ రేటుకే విక్రయించేటట్లు చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# " విశాఖ రైల్వేజోన్ బదిలీ ఆప్షన్ గడువు పొడిగింపు.."

**-ఈనెల 10 వరకు హెచ్ ఆర్ ఎం ఎస్ ఆప్షన్ విండో పునరుద్ధరణ...**

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్, తూర్పు తీర రైల్వే రాయగడ డివిజన్లకు బదిలీపై వెళ్ళదలుచుకునే నాన్-గజిటెడ్ సిబ్బంది సౌకర్యార్థం హెచ్ ఆర్ ఎం ఎస్ ఆప్షన్లు నమోదు చేసే గడువును రైల్వేబోర్డు పొడిగించింది. ఆప్షన్ ల విండోను గడువును ఇంతకుముందు 16 డిసెంబర్ 2025న ప్రారంభించి, 17 జనవరి 2026తో ముగించగా, పలువురు ఉద్యోగుల నుండి వస్తున్న విజ్ఞప్తులు మేరకు రైల్వేబోర్డు తాజాగా సోమవారం సాయంత్రం ఈమేరకు ఆదేశాలు జారీచేసింది. ఆప్షన్ ల ప్రక్రియను తిరిగి పునరుద్ధరిస్తున్నట్లు ఈనెల 10 వరకు గడువు పెంచినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈమేరకు అన్ని జోనల్ రైల్వేలకు, ఉత్పత్తి కర్మాగారాలకు తమ పరిధిలోని పనిచేస్తున్న సిబ్బందికి సమాచారం అందించి, నిర్ణీత గడువులోగా ఆప్షన్లు నమోదు అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## శ్రీవారి నిత్య అన్నదానానికి విరాళం



కదిరి అర్బన్, మేజర్ న్యూస్ : శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో నిర్వ హిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి అనంతపురంకు శ్రీవారి భక్తులు చంద్ర మోహన్ గుప్త, కుటుంబ సభ్యులైన రాఘవేంద్ర, నటరాజ్, కావ్యరాణి శ్రీస్వామివారి దర్శనార్థము విచ్చేసి రూ.10,00,000లు విరాళం అందజేశారు. వీరికి ఆలయ కార్యని ర్వహణాధికారి వెండిదండి శ్రీనివాస రెడ్డి, స్వామి, అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి, స్వామి వారి శేషవస్త్రము, చిత్రపటం, ప్రసాదము అందించారు. ఈ కార్య క్రమంలో మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ అశ్వర్థనారాయణ పాల్గొన్నారు.

## శివ స్వాములకు గురుస్వామి శివమణి అన్నదాన కార్యక్రమం



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఒంటా రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న పోలేరమ్మకు బాణాలు సమర్పించారు. అనంతరం పోలేరమ్మ దేవాలయంలో సోమవారం గురు స్వామి శివమణి, పెద్దన్న స్వామి, వీరి ఇద్దరి ఆధ్వర్యంలో శివ స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు గురు స్వామి శివమణి, పెద్దన్న స్వామి, వారి కి శివ భక్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మయ్య స్వామి, మల్లప్ప స్వామి, నరేంద్ర స్వామి, బొమ్మయ్య స్వామి, నవీన్ స్వామి, పెట్టి పిల్ల బొంబాయి స్వామి, ఓబులేష్ స్వామి, రాంబాబు స్వామి, బన్నీ స్వామి, మురళి స్వామి, మల్లేష్ స్వామి, పెద్ద నరేష్ స్వామి, కురుబ రామాంజనేయులు స్వామి తదితర శివ భక్తులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ సర్వీస్ అసోసియేషన్ శాఖ వారి డైరీ ఆవిష్కరణ



కంబదూరు, మేజర్ న్యూస్ : విజయవాడ లో ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ వారి డైరీ ఆవిష్కరణ తుమ్మల పల్లి కళా ప్రాంగణంలో రాష్ట్ర ట్రెజరీ డైరెక్టర్ మోహన్ రావు గారు రాష్ట్ర ఎన్జీజిఒ అధ్యక్షులు అలపర్తి విద్యా సాగర్ లు ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి రమణ, రాష్ట్ర ట్రెజరీ అధ్యక్షులు పాము శ్రీనివాస్, రమణ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య, అనంతపురం జిల్లా అధ్యక్షులు శంకర్ నారాయణ, మహేశ్వర్ రెడ్డి బోయపాటి అనంతయ్య, ఫరూక్ అహమ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి, రాష్ట్ర నాయకులు విశ్వనాథ్, జగదీష్, దంపెట్ల శ్రీనివాసులు, పద్మనాభం, గుత్తి సురేష్, రాజేష్, సుమన, భువనేశ్వరి, తిరుమల రెడ్డి, సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.





## బొబ్బిళ్ళకుంట అంజన్న సన్నిధిలో మాజీఎంపీ

కుందుర్పి(మేజర్ న్యూస్) : బొబ్బలకుంట ఆంజనేయ స్వామి సన్నిధిలో మాజీఎంపీ తలారిరంగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని అపిలేపల్లి లో ప్రతిసంవత్సరం ఆనవాయితీగా జరిగే బొబ్బలకుంట ఆంజనేయ స్వామి రథోత్సవశీ జరుగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా సోమవారం అనంతపురం పార్లమెంటు మాజీపార్లమెంట్ సభ్యులు,వైఎస్ఆర్సిపి కళ్యాణదుర్గం నియోజకవర్గం తలారి రంగయ్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఆయనకు గ్రామ సర్పంచ్ హసీనాబి ఆథావుల, స్థానిక వైసిపి నాయకులు రామకృష్ణ, మరిస్వామి,జానంపల్లి సోమశేఖర్,జానంపల్లి అంజి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి,ప్రత్యేక ఆశీర్వచనాలు, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో మంచి పసిడిపంటలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతరాయుడు,ఉపాధ్యక్షులు మరం భీమప్ప వైసీపీ నాయకులు, హరీష్,వైస్ ఎంపీపీ భీశీరెడ్డి, గొళ్ళ సూరి, వాల్మీకి కార్పొరేషన్ మాజీడైరెక్టర్ పాలాక్షి,కళ్యాణదుర్గం తాలూకా మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు నాగరాజు,బీసీ సెల్ రాష్ట్ర నేత ఈర్లగోడి రాము, అనేకమంది ప్రజాప్రతినిధులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

మరో వినూత్న కార్యక్రమానికి

# ఎపిఎస్పిడిసిఎల్ శ్రీకారం

**పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ**

**ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి**

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికై ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా డయల్ యువర్ సిఎండి డయల్ యువర్ ఎస్ఈ కరెంటోళ్ళ జనబాట లాంటి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎపిఎస్పిడిసిఎల్ పారిశ్రామిక రంగాన్ని కూడా ప్రోత్సహించడంలో భాగంగా పారిశ్రామిక విద్యుత్ సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక"ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతినెలా మొదటి బుధవారం ఉదయం 10:30గం ల నుంచి 11:30గం ల వరకు ఆయా జిల్లాల్లోని సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాల్లోనూ, ప్రతి మూడవ బుధవారం ఉదయం 10:30గం ల నుంచి 11:30గం ల వరకు ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. పారిశ్రామిక వినియోగదారులు సంబంధిత జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీరును నేరుగా కలిసి తమ విద్యుత్ సమస్యలను తెలియజేయాలని సూచించారు. జిల్లా స్థాయిలోని సూపరింటెండింగ్ ఇంజనీర్ పరిధిలో మొదటి బుధవారం పరిష్కారానికి నోచుకోని పారిశ్రామిక విద్యుత్ సమస్యలను మూడవ బుధవారం తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సిఎండిని నేరుగా కలిసి సమస్యల్ని విన్నవించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ సదవకాశాన్ని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలిపారు.



**డయల్ యువర్ సిఎండికి 50 వినతులు**

విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం సోమవారం డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమానికి 50 వినతులు అందినట్లు ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమం జరిగింది. సంస్థ పరిధిలోని 9 జిల్లాల వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, విద్యుత్ లైన్లు, లో-ఓల్టేజ్ సమస్య, ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు, విద్యుత్ స్తంభాల మార్పు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా 50 మంది వినియోగదారులు విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్ఆర్డి) కె. గురవయ్య, డైరెక్టర్ ఫైనాన్స్ (ఎఫ్ఏసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, ఆర్. పద్మ, కె. ఆది శేషయ్య, యం. మురళీ కుమార్, యం. ఉమాపతి, యం. కృష్ణా రెడ్డి, కె. సంపత్ కుమార్, సిహెచ్ రామచంద్ర రావు, జనరల్ మేనేజర్లు సురేంద్రరావు, జగదీష్, చక్రపాణి, శ్రీనివాసులు, లలిత తదితరులు పాల్గొన్నారు.





# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

అనంతపురం, మేజర్న్యూస్ : ఏపీఎన్జీజీఓ జిల్లా అధ్యక్షులు మాధవ ఆధ్వర్యంలో 37మంది హెల్త్ అసిస్టెంట్లకు అనంతపురం డీఎం అండ్ హెచ్ఓ రీపోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. తిరిగి ఉద్యోగంలో రావడానికి పెద్ద యజ్ఞమే చేసిన 1207 మిత్రులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీజీఓ జిల్లా అధ్యక్షులు మాధవ మాట్లాడుతూ.. వేరే ఏ ఉద్యోగానికి కూడా వీలు లేనివిధంగా వయస్సు మీరిపోయిన తరుణంలో నాడు అన్యాయంగా తొలగించబడి, తిరిగి ఉద్యోగంలో రావడానికి రైట్ రాయల్గా పోరాడి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ద్వారానే తీర్పు పొందింది. 13నెలలుగా ఇంటికి పరిమితమైనా మళ్లీ తిరిగి పోగొట్టుకున్న ఉద్యోగాలను తిరిగి అక్కడే సాధించాలనే వారి ఆశయం మేరకు ఎక్కడైతే పనిచేస్తున్నారో తిరిగి అదే స్థానంలో యథాతథంగా ఉద్యోగాలు పొందిన మిత్రులకు అభినందనలు తెలియజేశారు. జీవితాలలో వెలుగులు నింపడానికి కారకులైన ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా ప్రభుత్వానికి, కృషి చేసిన యూనియన్ నాయకులకు, ఏపీ ఎన్జీజీఓ రాష్ట్ర అధ్యక్షులు సాగర్, రామారెడ్డి, రవి, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రమోహన్, శ్రీధర్కి ఇతర నాయకులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# భక్తులకు మెరుగైన సేవలే లక్ష్యం..

### ఆలయ ధర్మకర్త మాకు శ్రీకాంత్

**గుత్తి,మేజర్ న్యూస్:** మండలంలో తొండపాడు లో వేలసిన మాణిక్య .బొలికొండ రంగనాథ స్వామి ఆలయం అభివృద్ధి తో పాటు భక్తులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కొనసాగుతుందని మాణిక్య రంగనాథ స్వామి ఆలయం కమిటీ ధర్మకర్త మాకం శ్రీకాంత్ సోమవారం విలేకరుల కు తెలిపారు.రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్య సంఘం మాణిక్య రంగనాథ స్వామి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులు భక్తులకు నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని సిఐ రామారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మాకు శ్రీకాంత్ అధ్యక్షుడు జి వి రామన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు (తిరునాల) కు విచ్చేస్తున్న భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్న ప్రసాదం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.మాణిక్య రంగనాథ స్వామి ఆలయకమిటీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులను చేపట్టడమే కాకుండా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నాట్లు వివరించారు . త్వరలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయిన తనయుడు గుత్తి పామిడి ఇంచార్జీ గుమ్మనూరు ఈశ్వర్‌చే ప్రారంభిస్తున్నట్లు తెలిపోయారు రాభోయె రోజుల్లో మరిన్ని అభివృద్ధి . సేవాకార్యక్రమాలు చేపడుతామన్నారు.ఈ కార్యక్రమంలో మంచి కంటి రామరంగయ్య సుదర్శన్ నాగరాజు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం


స్వామి వారికి పూల మాలలు తీసుకెళ్తున్న మంత్రి ఫైల్ ఫోటో

## శివస్వాములకు ఉత్సవ విగ్రహాల బహుకరణ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి గ్రామా నికి చెందిన చంద్ర శేఖర్ రెడ్డి(మెడికల్ స్టోర్ చంద్ర)శివ స్వాములకు శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను బహుకరించారు. శివ స్వాములు భజనలు కోసం ఉత్సవ విగ్రహాలు అవసరం అవ్వడంతో ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న మెడికల్ స్టోర్ చంద్ర ను అడిగిన వెంటనే తానే తీసిస్తానని చెప్పారు. చెప్పిన మాట ప్రకారం రూ.40 వేలు విలువ చేసే విగ్రహాలను బహుకరించారు. వాటికి శివ స్వాముల ఆధ్వర్యంలో లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మంటపం లో ఉన్న శివాలయంలో శివ స్వాముల సమక్షంలో ఆదివారం మెడికల్ స్టోర్ చంద్ర దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను స్వాములకు బహుకరించారు. ఈ సంద ర్భంగా శివస్వాములు మెడికల్ స్టోర్ చంద్ర దంపతులను ఆశీర్వదించి, కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఉన్నత విద్య... విలువలు కాపాడండి!

### - ప్రైవేటు వద్దు... ప్రభుత్వ కళాశాలలే ముద్దు



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం ఇంటర్ విద్యార్థిణి లకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చేర్పించాలని కోరుతూ... స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ కళాశాల లో చదవడం వలన తల్లి తండ్రులకు ఫీజుల బెడద ఉండదని ప్రస్తుతం కార్పొరేట్ కాలేజీల కంటే ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఉన్నత విద్య నేర్చుకోవడానికి ఎంతో మంది ఇష్ట పడుతున్నారని, కనుక విలువలు నేర్పించే ప్రభుత్వ విద్య నభ్యసించాలని ధర్మవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారు కోరారు.ఈ కార్యక్రమం లో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ హామీరానుయుమ్ డాక్టర్.ఎస్. షామివుల్లా, ఏ. కిరణ్ కుమార్, డా.బి. గోపాల్ నాయక్, బి. ఆనంద్, బి. మీనా, పెద్దన్న, రామాంజుల రెడ్డి, మల్లికార్జున, అక్రమ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## " కేంద్ర బడ్జెట్ లో రాష్ట్ర రైల్వేకు రూ.10,134 కోట్లు కేటాయింపు.."

### -మౌలిక సదుపాయాల కల్పనలో విప్లవాత్మక మార్పులు
### - బడ్జెట్‌లో చరిత్రాత్మక కేటాయింపులు

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** రానున్న 2026-27 కేంద్ర వార్షిక బడ్జెట్ లో దక్షిణ మధ్య రైల్వే జోన్ లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.10,134 కోట్ల రూపాయల నిధులను కేటాయించినట్లు రైల్వే శాఖామంత్రి అశ్వినీ వైష్ణవ్, సహాయ మంత్రి సోమన్నలు తెలిపారు.
రైల్ భవన్ నుండి సోమవారం సాయంత్రం వర్చువల్ ద్వారా నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...
2009-14 బడ్జెట్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సగటు వార్షికంగా బడ్జెట్ ను సగటున రూ.886 కోట్ల రూపాయలున్న రైల్వే బడ్జెట్ కేటాయింపులు, 2026-27 నాటికి విభజిత ఆంధ్రప్రదేశ్ కు రూ.10,134 కోట్లకు పెంచామని అలాగే తెలంగాణ రాష్ట్రానికి రూ. 5,454 కోట్ల రూపాయల నిధులను కేటాయించినట్లు తెలిపారు. వెరసి తెలుగు రాష్ట్రాలకు రూ.5,588 కోట్ల రూపాయలను కేటాయించాలన్నారు. ఇది గత 2009-14 బడ్జెట్ లతో పోల్చితే దాదాపు 11 రెట్లు అధికమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పనులు వేగంగా కొనసాగుతున్నాయని మొత్తం రూ.92,649 కోట్ల విలువైన పనులు ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్నాయని, ట్రాక్‌ల నిర్మాణం, స్టేషన్ల పునరాభివృద్ధి,భద్రతా ప్రమాణాల మెరుగుదల వంటి పనులు ఈ పెట్టుబడుల్లో ఉన్నాయన్నారు. ప్రయాణికుల సౌకర్యాల కల్పనే లక్ష్యంగా చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ పథకం పనులు జరుగుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 73 రైల్వే స్టేషన్లు పూర్తిస్థాయి పునర్వికాసానికి ఎంపిక కాగా ఇందుకు మొత్తం రూ.3,418 కోట్ల కేటాయించామన్నారు. రాష్ట్రంలో సుల్లూరుపేట, రాయనపాడు, కాకినాడ టౌన్, మంగళగిరి, తుని స్టేషన్లలో పనులు పూర్తి అయినట్లు తెలిపారు. మెరుగైన రైల్వే కనెక్టివిటీ రాష్ట్రంలో ప్రీమియం రైళ్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. 8 జతల వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లు, మరో 8 జతల అమృత్ భారత్ రైళ్లు ఒప్రస్తుతం ప్రయాణికులకు సేవలందిస్తున్నాయని,ట్రాక్ విస్తరణ, విద్యుదీకరణ వందశాతం పూర్తి అయినట్లు తెలిపారు.



2014 తర్వాత రాష్ట్రంలో సుమారు 1,700 కి.మీ. కొత్త రైల్వే ట్రాక్‌లు నిర్మించామని, మొత్తం 1,949 కి.మీ. రైల్వే మార్గాలు విద్యుదీకరించబడి, ఆంధ్రప్రదేశ్ 100 శాతం విద్యుదీకరణ సాధించిందన్నారు.ఇప్పటి వరకు 805 ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు నిర్మించామని,కవచ్ భద్రతా వ్యవస్థ రైళ్ల భద్రతను మరింత బలోపేతం చేసే కవచ్ వ్యవస్థ అమలు దశలో ఉందని చెబుతూ రైలు సర్వీసులను గంటకు 130 కిలోమీటర్ల వేగంతో నడిపేందుకు అందుబాటులో తీసుకోవచ్చామని, మొత్తం 3,137 రూట్ కిలోమీటర్లలో కవచ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో 2,507 రూట్ కిలోమీటర్లకు సంబంధించిన టెండర్ లో దశలో ఉన్నాయని వివరించారు. రెండో విడతలో బుల్లెట్ రైళ్ల ను నడిపేందుకు సంబంధించి ప్రత్యేక కారిడార్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా తిరిగే బుల్లెట్ రైళ్లు హైదరాబాద్-చెన్నైకు కేవలం 2 గంటల55 నిమిషాలలో చేరుకోవచ్చని, అలాగే రాయలసీమల కర్నూలు, ఉమ్మడి అనంతపురం జిల్లాల మీదుగా హైదరాబాద్- బెంగళూరు మధ్య కేవలం రెండు గంటల కాలవ్యవధిలోను, హైదరాబాద్-పూణే కు మధ్య ఒక గంట 55 నిమిషాలలో గమ్యస్థానాలకు చేరుకోవచ్చు అని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, సీనియర్ డి సి ఎం ఎన్.మనోజ్, డాక్టర్.శ్రావన్ కుమార్, పి ఆర్ ఐ గిరీష్ కుమార్, సిసిఐ బాపూజీ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను వణికిస్తున్న చిరుత పులి



**నార్పల మేజర్ న్యూస్:** మండల పరిధిలో ని బొందలవాడ గ్రామం, బుక్కరాయ సముద్రం మండలం సంజీపురం తదితర ప్రాంతాల్లో నారాయణస్వామి, లక్ష్మీదేవి, వెంకటనాయుడులపై చిరుత దాడి చేసింది. ఈ ప్రాంతాల్లో చిరుత పులి సంచారం సంచరిస్తుండంతో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వ్యవసాయ పొలాలు అటవీ ప్రాంతాల పరిసరాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. చిరుత పులిని పట్టుకునేందుకు మత్తు ఇంజక్షన్ బృందం, బోన్లను సిద్ధం చేసి అటవీ శాఖ చర్యలు ప్రారంభించిందన్నారు. గ్రామ ప్రజలు ముఖ్యంగా రాత్రి వేళల్లో పొలాల వైపు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ఈ ఘటనలో గాయపడిన వారి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, వారికి తక్షణ వైద్య సహాయం అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని తెలిపారు. అటవీ శాఖ, పోలీస్ శాఖలతో సమన్వయం చేస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని సంబంధిత ప్రాంతాల్లో అవసరమైన పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు బాధితులను పరామర్శించారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, అయితే అప్రమత్తంగా ఉండాలని కోరారు.



## మట్టి నమూనా సేకరణను పరిశీలించిన జిల్లా అధికారులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయం సాగుపై రైతులు దృష్టి సరిస్తే మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ఎం రవి పేర్కొన్నారు. జాతీయ ప్రకృతి వ్యవసాయం మిషన్‌లో భాగంగా సోమవారం అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైతు కే రాధమ్మ పొలంలో జిల్లా వ్యవసాయ అధికారి గమ్ రవి ప్రకృతి వ్యవసాయ డిపిఎమ్ లక్ష్మణ నాయక్, భూసార పరీక్ష కేంద్రం ఏ డి ఏ రోజా పుష్పలత మట్టి నమూనా సేకరణను పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ మట్టి నమూనా సేకరించి భూసార పరీక్షలు ఆధారంగా పంటలు సాగు చేస్తే రైతులు మంచి దిగుబడులు పొందవచ్చునని... రైతులు దీనిపై అవగాహన కలిగి ఉండి.. వ్యవసాయ అధికారులతో సలహాలు సూచనలు తీసుకోవాలని వారు తెలియజేశారు. కార్యక్రమంలో భూసార పరీక్షల కేంద్రం ఏవో శ్రీనాథ్, ఏవో వెంకట్ కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### ఎమ్మెల్యే పల్లె సింధూర..



**పుట్టపర్తి, మేజర్ న్యూస్: -** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 28 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.15,48,425 ల ఆర్థిక చెక్కులను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టపర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు 231 మందికి రూ.2.37 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని చెరువులకు నీళ్లు ఇవ్వాలి : ఎమ్మెల్యే పరిటాల సునీత

**- ఎన్ఆర్ఈజీఎస్ పనులపై పంచాయతీ రాజ్ అధికారులతో సమావేశం**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** పీఏబీఆర్ కుడికాలువ పరిధిలోని రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరు ఇవ్వాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులకు సూచించారు. వారం రోజుల వ్యవధిలో పీఏబీఆర్ అధికారులతో రెండవసారి సమావేశమయ్యారు. సోమవారం నగరంలోని ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో పీఏబీఆర్ ఎస్ఈ, ఏఈలు ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. జలాశయం నుంచి కుడి కాలువకు నీరు వదిలి 15రోజులు దాటినా సరైన ప్రవాహం లేదని ఎమ్మెల్యే సునీత అన్నారు. చివరి చెరువు నుంచి నీరు నింపుతూ రావాల్సి ఉన్నా.. ఇంత తక్కువ పరిమాణంలో నీరు వదిలితే అన్ని చెరువులకు నీరు ఎప్పుడు అందుతుందన్నారు. గత వారంలో సమావేశం నిర్వహించి నీటి వేగాన్ని పెంచాలని చెప్పామని.. అయినా అంతే పరిమాణంలో నీరు వస్తోందన్నారు. గత కొన్నేళ్లుగా రాప్తాడు నియోజకవర్గంలోని చెరువులకు కుడికాలువ కింద కేటాయించిన నీరు కూడా రావడం లేదన్నారు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో 50 నుంచి 75శాతం మేర నీరు చెరువులకు ఇవ్వాల్సిందేనన్నారు. దీనిపై అవసరమైతే ఉన్నత స్థాయిలో కూడా మాట్లాడుతామన్నారు. ప్రస్తుతం నీరు ఉన్నా కూడా ఇవ్వలేకపోతే.. రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. సమావేశంలో అధికారులు కూడా నీటి వేగం పెంచేలా చూస్తామని ఎమ్మెల్యే సునీతకు తెలియజేశారు. మరోవైపు నియోజవర్గంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై పంచాయతీ రాజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీల వారిగా ఎన్ని పనులు జరుగుతున్నాయి.. ఎక్కడెక్కడ పెండింగ్, మస్టర్ల సమస్యలు వంటి వాటిపై ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే చేపట్టాలని.. కొత్తపనులు చేపట్టడానికి ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# కేజీబీవీ విద్యార్థులు లక్ష్యంతో చదవాలి : ఎంఈఓ మున్వర్ బాషా



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్** స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ ని మండల విద్యాశాఖ అధికారి మున్వర్ బాషా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థుల విద్యా ప్రమాణాల గురించి అడిగి తెలుసుకున్నారు.

**పదవ తరగతి విద్యార్థులకు దిశానిర్దేశం**

వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో పదవ తరగతి విద్యార్థినులతో ఎంఈఓ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రణాళికాబద్ధమైన చదువు: పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా, ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లక్ష్య సాధన: ఉన్నత ఆశయాలను కలిగి ఉండి, కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. సందేహాల నివృత్తి: ఏవైనా సబ్జెక్టుల్లో సందేహాలుంటే వెంటనే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని విద్యార్థులకు ధైర్యం చెప్పారు.

**హాజరు మరియు రికార్డుల తనిఖీ**

అనంతరం ఆయన ఉపాధ్యాయుల హాజరు పట్టికను, విద్యార్థుల డైలీ అటెండెన్స్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూడాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను, విద్యార్థులకు అందుతున్న భోజన వసతులను ఆయన పరిశీలించారు. నాణ్యమైన విద్యాబోధనతో పాటు విద్యార్థుల ఆరోగ్యం మరియు భద్రత విషయంలో రాజీ పడకూడదని పాఠశాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయ బృందం సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన నవదశ వార్షిక బ్రహ్మోత్సవాలు

**- శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జ్ఞాన బోధ సభా ట్రస్ట్ కమిటీ సభ్యులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జనవరి 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నవదశ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ, శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జాన బోధ సభా ట్రస్ట్ కమిటీ సభ్యులు మేటికలకులయప్ప, దత్త శివ, బిల్లే నాగప్ప, సాగసురేష్, శంకర సంజీవులు, రంగా, శీనా, గుద్దటి రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరవ, చివరి రోజున ఆలయంలో సుప్రభాత సేవ, పుష్పయాగం, ప్రత్యేక పూజలు లను అర్చకులు సుదర్శన చార్యులు, నాగ నరసింహ ఆచార్యులు వారి శిష్య బృందం వెంకట సాయి ఆచార్యులు, అనిల్ కుమార్, హర్షవర్ధన్, వెంకట్ వేణు, చరణ్ లతో కలిసి వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో పూజలు నిర్వహించారు అని తెలిపారు. అదేవిధంగా ఉదయం అశ్వ వాహనంలో పట్టణ పురవీధులలో ఊరేగించారు. వాహన ఉభయ దాతలుగా మంచు కండి మంజువాని, కీర్తిశేషులు గాదంశెట్టి ప్రకాష్ గుప్తా వ్యవహరించారని తెలిపారు. దాతల పేరిటన ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. తొలుత మూలవిరాట్ విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు భక్తాదుల ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. మొత్తం ఆరు రోజులలో భక్తాజులతో ఉభయ దాతలతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు, దాతలు, ఆలయ అభివృద్ధి కమిటీ, ఎస్ డి హెచ్ ఎస్ వాలంటీర్లు, మహిళా మండలి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

**- రోటరీ క్లబ్ ప్రతినిధులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా)లో ఈ నెల 8వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ కోశాధికారి నరేందర్ రెడ్డి కార్యదర్శి విజయభాస్కర్ క్యాంపు చైర్మన్ చంద్రశేఖర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పట్టణ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు సేవలు చేస్తూ ఉచిత వైద్య చికిత్సలతో పాటు, ఉచిత వసతి, ఉచిత ఆపరేషన్లు, ఉచితంగా అద్దాలను పంపిణీ చేస్తామని తెలిపారు. పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడంలోనే రోటరీ క్లబ్ విశేష కృషి చేస్తుందని తెలిపారు. షుగరు, బిపి ఉన్నవారు పరీక్షలు నిర్వహించుకుని తగ్గించుకున్న తర్వాత రావాలని తెలిపారు. తదుపరి సాంస్కృతిక మండలిలో కరపత్రాలని విడుదల చేశారు. కావున ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, సత్రశాల ప్రసన్న కుమార్, శ్రీనివాసులు, సోలిగాల వెంకటేశులు పాల్గొన్నారు.

# 4న ప్రత్యేక విద్యుత్ అదాలత్

రామగిరి మేజర్ న్యూస్ : **విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక పుట్టపర్తి** ఆపరేషన్ డివిజన్ వారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాములు ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించబడుతుందని రామగిరి మండలం విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక విద్యుత్ అదాలత్ పుట్టపర్తి లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయ ప్రాంగణంలో మధ్యాహ్నం మూడున్నర నుంచి ఐదున్నర గంటల్లోపు నిర్వహించబడుతుందని , కావున విద్యుత్ వినియోగదారుల యొక్క పరిష్కారం కానీ దీర్ఘకాలిక సమస్యలను వ్రాతపూర్వక ఫిర్యాదు ద్వారా తెలియపరచి వారి సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా రామగిరి మండలం విద్యుత్ శాఖ సిబ్బంది పేర్కొన్నారు.

# అన్నదానం దైవ సేవతో సమానం

**- గురూజీలు యోగి ముక్తేశ్వరీ మాతాజీ, మోక్షి ముక్తేశ్వరీ మాతాజీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అన్నదానం దైవ సేవతో సమానమని పరమ సంస్థానం శ్రీ పరమ పిత శ్రీ వెంకటరమణాచార్య గురువు చారిటబుల్ ట్రస్ట్ గురువులు యోగి ముకేశ్వరీ మాతాజీ, మోక్షి ముక్తేశ్వరీ మాతాజీలు తెలిపారు. ఈ సందర్భంగా 14వ ఆరాధన మహోత్స వములు పురస్కరించుకొని చివరి రోజు గురువులైన మాతాజీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వన్ టౌన్ ఎస్ఐ ఉమాదేవి హాజరు కావడం జరిగింది. అనంతరం ఎస్సై ఉమాదేవి మాట్లాడుతూ రమణాచార్య గురువు చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందించదగ్గ విషయమని వారు తెలిపారు. అంతేకాకుండా వివిధ సేవా కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా నిర్వహించడం ప్రజలకు మేలు కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వైస్ చైర్మన్ అశోక్ కుమార్, కార్యదర్శి రామాంజనేయ ఆచారి, ఉప కార్యదర్శి మల్లికార్జున, కోశాధికారి నాగభూషణంతో పాటు శిష్య బృందం పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో చేనేతకు మొండి చేయి..

**- 69 లక్షల మందికి కేవలం రూ. 200 కోట్లు కేటాయింపు అన్యాయం**


**- ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ**




శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో చేనేతకు కేవలం రూ.200 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందని చేనేత, జోలి శాఖ రెండిటికి కలిపి 5272 కోట్లు కేటాంచడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, ఉపాధ్యక్షులు విజయభాస్కర్,చేనేత నాయకులు చెన్నంపల్లి శ్రీనివాసులు,శ్రీధర్, శ్రీనివాసులు,శంకారపు రాజ, జింక కేశవ లతో కలసి విలేకర్ల సమావేశంలో వెంకటనారాయణ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తర్వాత 69 లక్షల కుటుంబాలు పైగా ఉపాధి కల్పిస్తున్నటువంటి చేనేత పరిశ్రమకు కేవలం రూ. 200 కోట్లు కేటాయించడం చాలా దారుణం అన్నారు గతంలో మహాత్మా గాంధీ బుంకర్ భీమా యోజన పథకం,కింగ్ క్యాలటి,డైయింగ్ ఎన్ ఎచ్ డీ సీ మార్జిన్ మని స్కీమ్,చేనేత కార్మికులకు 90 శాతం సబ్సిడీ క్రింద మగ్గం పరికరాలు ఇచ్చేవారని ఆర్ ఎస్ యు వై స్కీమ్ క్రింద మగ్గం షెడ్డు నిర్మాణాలకు సబ్సిడీ గతం లో ఇచ్చేవారని కానీ ఇప్పుడు చేనేత కార్మికులకు ఉపయోగపడే విధంగా ఏ ఒక్క పథకం కూడా లేదు అన్నారు కేంద్ర బడ్జెట్లో చేనేతకు జీఎస్టీని పూర్తిగా రద్దుచేయాలనీ చేనేత కార్మికులకు మగ్గం పరికరాలు పూర్తి సబ్సిడీ తో అంద చేసి చేనేత పరిశ్రమను కాపాడాలని వారు డిమాండ్ చేసారు.

# శివస్వాముల పాదయాత్రకు ఎమ్మెల్యే అభయహస్తం

**పది రోజుల పాటు అన్నదానం ఖర్చు భరిస్తానని ప్రకటన**





**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్** :నియోజకవర్గ ప్రజల సంక్షేమంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామంలో శివదీక్ష పూర్తి చేసుకుని శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనార్థం ఈ నెల 4 పాదయాత్రకు బయలుదేరనున్న శివస్వాములకు ఆయన అభయహస్తం అందించారు. లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన శివస్వాములు గత నాలుగేళ్లుగా నిరంతరంగా 42 రోజుల కఠిన శివదీక్ష అనంతరం శ్రీశైలానికి పాదయాత్ర చేయడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు.

### ప్రకృతి వనరుల

# దోపిడి అరికట్టాలి

**– ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవాలి**

**కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన ఉప్పలపాడు గ్రామస్తులు**

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక రైతుల భవిష్యత్తు జీవనోపాధి, మంచినీటి పథకానికి నష్టం కలిగించేలా ఎటువంటి అనుమతి లేకుండా చిత్రావతి నది నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తు న్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గ్రీవెన్స్లో జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ కు ఉప్పలపాడు గ్రామస్తులు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ప్రదేశాలలో మాత్రమే ఇసుక తవ్వకాలు చేపట్టాల్సిఉండగా, ఇటువంటి అనుమతులు లేని ఉప్పలపాడు సమీపాన గల చిత్రావతి నది పరివాహ ప్రాంతాలలోనూ, సమీప వ్యవసాయబావుల వద్దను పెద్ద ఎత్తున అక్రమంగా ఇసుకను త్రవ్వి తరలిస్తున్నారని, తద్వారా ప్రకృతి వనరులు, సమీప రైతుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని, అలాగే ఉప్పలపాడు రక్షిత మంచినీటి పథకం దెబ్బతిని ప్రమాదం ఉందని వారు తెలిపారు. తమస్వార్థం కోసం కొందరు వ్యక్తులు రైతుల జీవనోపాధి దెబ్బతినేలా, చిత్రావతి నది పరివాహ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున ఇసుకను తరలించడం వలన నదీ పరివాహక ప్రాంతంలో నీటి నిలువ సామర్థ్యం తగ్గే ప్రమాదం ఉందని తద్వారా వ్యవసాయ బోరుల ద్వారా పంట సాగు చేసుకుంటున్న రైతులు నీరంధక జీవనోపాధి కోల్పోయే అవకాశం ఉందన్నారు. అలాగే ఉప్పలపాడు, 17 గ్రామాలకు నీటి




సరఫరా నిమిత్తం ఏర్పాటు చేసిన ఉప్పలపాడు నీటి పథకం బోరుబావులలో నీరు తగ్గి గ్రామాలకు నీటి సల్ఫరా ఆగిపోయే ప్రమాదం ఎంతైనా ఉందన్నారు. అధికలోడు, అతివేగంతో ఇసుక రవాణా చేసే వాహ నాలు రాకపోకలు సాగించడం వలన రహదారులు గోతు లమయంగా మారాయని, రేయింబవళు వాహనాల రాకపోకలతో గ్రామస్తులు రాత్రివేళ ప్రాణాలు అరచేత పెట్టుకొని జీవించాల్సి వస్తోందన్నారు. గతంలో గ్రామస్తులు అక్రమ ఇసుక రవాణా అడ్డుకోవడం జరిగిందని, ఈ మేరకు స్థానిక, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. నిత్యం ఇసుక అక్రమ రవాణా వాహనాల రాకపోకల కారణంగా చుట్టుపక్కల ప్రాంతాలు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.ఆదివారం సైతం ఇసుకను తరలిస్తున్న టిప్పర్ గ్రామస్తులు అడ్డుకొని అధికారులకు అప్పగించడం జరిగిందన్నారు. ప్రకృతి వనరులను దోచుకొంటూ రైతుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నఅక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## ఆసంవారిపల్లిలో చోరీ

**– 31 గ్రాముల బంగారం, రూ. 20 వేలు నగదు అపహరణ**

**– చోరీ జరిగిన ఇంటిని పరిశీలించిన పోలీసులు**



**ఎన్. పీకుంట, మేజర్ న్యూస్:** మండలంలోని ఆసంవారిపల్లి గ్రామానికి చెందిన సిద్ధహరీష్ నాయుడు ఇంటిలో ఆదివారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. బాధితుడు తెలిపిన మేరకు వివరాలు ఇలాఉన్నాయి. ఆదివారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో తన భార్య ఇంటి సమీపంలో ఉన్నశివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటే వెళ్ళినట్లు తెలిపారు. తిరిగి 10 గంటలకు వచ్చిచూడగా ఇంటికి వేసిన తాళమును పగులగొట్టి ఇంటిలోని బీరువా తాళాలు పగులగొట్టి అందులో దాచిఉంచిన 31 గ్రాముల బంగారం, రూ.20 వేలు నగదును దొంగలు దోచుకెళ్ళినట్లు వాపోయారు. ఈ విషయమై ఎన్ పికుంట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ కిషోర్ రెడ్డి, క్రైమ్ బ్రాంచ్ పోలీసులు పగులగొట్టిన బీరువాను పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.



## వాటర్ షెడ్ పనులు సద్వినియోగం చేసుకోండి

**–డిడిఎం అనురాధ**

**కుందుర్పి(మేజర్ న్యూస్)** వాటర్ షెడ్ పనులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లాఅభివృద్ధి మేనేజర్ అనురాధ పేర్కొన్నారు మండల పరిధిలోని ఎల్లాచింతలో వాటర్ షెడ్ ప్రాజెక్ట్ లో భాగంగా జరిగిన ఎన్ఎఫ్బి పనుల భూమి పూజా కార్యక్రమంలో వాటర్ షెడ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ అనురాధ ముఖ్య అతిథులుగా పాల్గొని భూమిపూజా నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ గ్రామరైతుల అభివృద్ధి కోసం వాటర్షెడ్ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్రంలో వాటర్ షెడ్ కు ఎంపికైన గ్రామాల ప్రాముఖ్యతను తెలియజేశారు.అలాంటి గ్రామాలకు స్వచ్ఛంద సేవా సంస్థల అందించి సౌకర్యాలను వాటివల్ల ప్రజలకు జరిగే ఉపయోగాలు తెలియజేశారు. ఎల్లచింత కు 7.25 లక్షల ఎన్ఎఫ్బి నిధులు మంజూరయ్యాయని కూలీలు ఐక్యతతో నాణ్యమైన పనులు నిర్వహిస్తే రాబోయే కాలంలో మరిన్ని నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామ న్నారు.ఈకార్యక్రమం లో గ్రామసర్పంచ్ లలిత బొమ్మయ్య,మండల ఉపాధ్యక్షులు భీశీరెడ్డి, రామయ్యశెట్టి,ఇంజనీర్ అనిల్,ఎస్టిఓ రామకృష్ణ,గ్రామ పెద్దలు శ్రీనివాసులు,మహిళా సంఘాలసభ్యులు, రైతు కూలీలు కమిటీ మెంబర్లు హాజరు కావడం జరిగింది..

## భారత బడ్జెట్ వికసిత్ బడ్జెట్



**ఎన్.పి కుంట, మేజర్ న్యూస్ :** భారత ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో భారత ఆర్థిక నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ – 2026–27 పై నంబులపూలకుంట మండలం కేంద్రంలో ఎన్డీయే కూటమి నాయకులు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి నాయకులు బడ్జెట్ 2026–27 జిల్లా కో–కన్వీనర్ షేక్ సమీవుల్లా మాట్లాడుతూ ఈ బడ్జెట్ ఉత్పత్తి, రక్షణ, విద్య, వైద్యం, తయారీ రంగాలకు, మధ్య తరగతి, నిమ్నవర్గాల ప్రజలకు, వ్యవసాయ రంగానికి, ఉద్యగ కల్పన లాంటి అన్ని రంగాలకు ప్రోత్సాహకాలు ఇచ్చే విధంగా రూపకల్పన చేయబడిందని అన్నారు.తాత్కాలిక ప్రయోజనాలకు ఆర్భాటాలకు కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరే విధంగా ఈ బడ్జెట్ ఉందని, ఇది పూర్తిగా వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనకు బాటలు వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కసెట్టి రామ్మోహన్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి కె. నాగార్జున, మైనారిటీ మోర్చా మాజీ మండల అధ్యక్షుడు షేక్ ఇంతియాజ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మొగల్ సమీవుల్లా, మైనారిటీ నాయకులు తాజుద్దీన్, షేక్ షబ్బీర్, షేక్ హనీఫా, ఎన్డీయే నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి పంచలోహ త్రిశూలం వితరణ

**ఓడిచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ వద్ద శివాలయానికి సోమవారం వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎ.నరేష్ బాబు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆలయ ప్రధాన అర్చకులు మురళిస్వామివారికి పంచలోహ త్రిశూలం అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు మురళిస్వామి మాట్లాడుతూ శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయానికి సుమారు 9 వేలు విలువ చేసే ఢమరుకం ఆకృతి పంచ లోహ త్రిశూలం అందించడం అభినందనీయమని,ఇలాంటి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపట్టి స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.కమిటి అధ్యక్షుడు ఎం.నరేష్ బాబు, కోశాధికారి ఈ.శ్రీనివాసులు, చరణ్ సాహూ మాట్లాడుతూ వరసిద్ధి వినాయక కమిటీ ఉపాధ్యక్షులు ఎస్. అరవింద్, కార్యదర్శి ఈ.రమణ,టి.గణేష్,కార్యవర్గ సభ్యులు ఈ.జగదీష్, యు.సతీష్, బి.సురేష్, సి.మహేష్ తదితర సేవకుల సహకారాలతో భవిష్యత్తులో వివిధ దేవతామూర్తుల ఆలయాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## ఒకే రాత్రి 11 బోర్ల వద్ద నుంచి కేబుల్ వైర్ల చోరీ



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మ దూడి గ్రామంలో ఆదివారం రాత్రి 11 మంది రైతులకు చెందిన వ్యవసాయ బోర్ల వద్ద నుంచి కేబుల్ వైర్లను గుర్తు తెలియని దుండగులు కత్తిరించుకొని తీసుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. మదూడి గ్రామంలోని సర్పంచ్ శివకుమార్ కు చెందిన 100 మీటర్లు కేబుల్ వైరు, దేవరాజు కు చెందిన 20 మీటర్ల కేబుల్ వైరు,పూజారి శివన్నకు చెందిన 60 మీటర్ల కేబుల్ వైరు, పూజారి రంగనాథ ప్పకు చెందిన 30 మీటర్ల కేబుల్ వైరు, శ్రీనాథ్ కు చెందిన 60 మీటర్ల కేబుల్ వైరు, మహేష్ కు చెందిన 80 మీటర్ల కేబుల్ వైరు, గిరిష్ స్వామికి చెందిన 180 మీటర్ల కేబుల్ వైరు, సత్యనారాయణకు చెందిన 80 మీటర్ల కేబుల్ వైరు, రవిశంకర్ ఆరాధ్యకు చెందిన 10 మీటర్ల కేబుల్ వైరు, మాజీ ఎంపీపీ నరసింహయ్యకు చెందిన 15 మీటర్ల కేబుల్ వైరు,గోవిందప్ప కు చెందిన 70 మీటర్ల కేబుల్ వైరును మరియు అదేవిధంగా కరిదా సన పల్లి గ్రామపంచాయతీకి చెందిన వాటర్ వర్క్స్ బోరుకు సంబంధించిన 5 మీటర్ల కేబుల్ వైరును దొంగతనంగా కత్తిరించుకొని దొంగలు ఎత్తుకెళ్లారు. ప్రస్తుతం పొలాల్లో పంటలు లేనందున రైతులు సైతం ఇంటివద్దని ఉండడంతో రాత్రిపూట కాపాలా ఎవరు లేనందున బోరు బావుల వద్ద కేబుల్ వైర్ల చోరీలకు దొంగలు పాల్పడుతున్నారు. అగళి పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు.

## గల్లంతైన యువకుడి శవం లభ్యం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని నక్కలగుట్ట ( చౌదేశ్వ రికాలని ) వద్ద ఉన్న పంపు హౌస్ వద్ద నిన్న ఈతకు వెళ్లి ఓ యువకుడు నీటిలో మునిగిపోయాడు. పోలీసుసులు ఆదివారం నుంచి ముమ్మర ప్రయత్నాలు చేసి నేడు అగ్నిమపక సిబ్బంది సహాయంతో హంద్రీనీవా కాలువలో గాలించగా మునిగి పోయిన యువకుడి మృతదేహం లభిం చినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఎస్సై రమేష్ బాబు సూచనల మేరకు ఏఎస్ఐ దేవానంద్, పోలీస్ సిబ్బందితో కలిసి యువకుడి శవాన్ని బయటకు తీశారు. ఇతను పెను కొండలోని నారాయణమ్మ కాలనీకి చెందిన మహేష్ కుమార్ అని, ఇతను బేల్దారు పని చేసుకుంటూ ఉండేవాడని తన అన్న శివశంకర్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గుడిబండ లో బాలికల గురుకుల ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**గుడిబండ మేజర్ న్యూస్ :** మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల కళాశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ మంజుల తెలిపారు. ఫిబ్రవరి 4 నుంచి మార్చి 4 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చని ఆమె వివరించారు. ఏప్రిల్ 4 నుంచి ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ మంజుల సూచించారు. ప్రవేశాలపై పూర్తి వివరాలు గురుకుల కళాశాల అధికారిక వెబ్సైట్ లో అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు.

## అవార్డు గ్రహీతలకు సన్మానం



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం ఉత్తమ సేవాఅవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ రమణరెడ్డి విచ్చేసి ఉత్తమ అవార్డుల గ్రహీతలైన ఏపివో మంజునాథ్, మండల విద్యాశాఖదికారి తీరుపాల్ నాయక్, ఈసీ సుబ్బారెడ్డిలకు పూల మాలలువేసి, దృశ్యాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమణ రెడ్డి మాట్లాడుతూ మండలానికి మూడు ఉత్తమ సేవా అవా ర్డులు లభించడం అభినందనీయం, గర్వకారణం అన్నారు. అవార్డు గ్రహీతలను అభినందించారు. అవార్డు గ్రహీతలు రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ. కవిత, మండల వ్యవ సాయ అధికారిని లక్ష్మీ ప్రియ,వైస్ ఎంపీపీ నారాయణస్వామి, బీసీ మండల అధ్యక్షులు కదిరి సాని దేవేంద్ర గౌడ్ ,సతీష్ చౌదరి, సూపర్వైజర్ సుధాకర్ అంగన్వాడి సూపర్వైజర్ జయమ్మ, ఉపాధి సిబ్బంది రమేష్, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది విశ్వేశ్వర, వ్యవ సాయ శాఖ సిబ్బంది గీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**వికలాంగులు, వృద్ధుల సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి..**
**జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్**



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్** ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పట్ల పోలీసు అధికారులు అత్యంత వేగంగా స్పందించాలని, ముఖ్యంగా వికలాంగులు, వృద్ధుల సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. సోమవారం పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా పాల్గొని బాధితుల నుంచి 130, వినతులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నడవలేని వికలాంగుల వద్దకే వెళ్లి స్వయంగా వారి సమస్యను విని, తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భూ తగాదాలు, భార్యాభర్తల మధ్య వివాదాలు, సైబర్ నేరాలు, చీటీ మోసాలు తదితర సమస్యలపై బాధితులు తమ విన్నపాలను ఎస్పీ కి తెలియజేశారు. ఈ ఫిర్యాదులపై వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. "న్యాయం కోసం పోలీస్ స్టేషన్ వచ్చే సామాన్యుడికి భరోసా కల్పించాలి. చట్టపరిధిలో విచారణ పూర్తి చేసి, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను వెంటనే జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపాలి" అని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఇందిర, ఎస్బీ సిఐ వెంకటేశ్వర్లు, డిటిఆర్బి సిఐ లక్ష్మీకాంత్ రెడ్డి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# "మేము సైతం" కార్యక్రమం ద్వారా బాల్య వివాహాలు అరికడదాం..

**కలెక్టర్ శ్యాం ప్రసాద్..**







**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** – శ్రీ సత్యసాయి జిల్లాలో "మేము సైతం"అనే కార్యక్రమం ద్వారా బాల్య వివాహాలను అరికడతామని కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ భానుజా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రచార వాహనాన్ని కలెక్టర్ శ్యాంప్రసాద్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, 18 నుంచి 21 సంవత్సరాల లోపు గల బాలికల తల్లిదండ్రుల నుంచి ఒక అఫిడవిట్ తీసుకోవడం జరుగుతుందని, 18 సంవత్సరాలు దాటేవరకు పిల్లలకు వివాహాలు చేయబోమని వారి నుంచి అంగీకార పత్రం తీసుకుంటామన్నారు. ఆ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా తీసుకునే చర్యలకు మేము అంగీకరిస్తాము అంటూ అంగీకార పత్రం తీసుకుంటామన్నారు. కాల్ సెంటర్ కు వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లాలో గత ఏడాది 150 దాకా బాల్య వివాహాలను ఆపడం జరిగిందని, ఈ ఏడాది సైతం టీంలు యాక్టివ్ గా పనిచేస్తున్నాయన్నారు. రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా బాల్య వివాహాల నిర్మూలనకు ప్రచార వాహనం ద్వారా జిల్లాలో అవగాహన కల్పిస్తున్నారని, ఐసిడిఎస్ శాఖ ద్వారా డిజిటల్ వాహనంతో జిల్లాలోని పలు కేంద్రాలలో ప్రచారం నిర్వహిస్తామన్నారు.

**వెట్టి చాకిరి విముక్తి కోసం కమిటీలు ఏర్పాటు చేస్తాం:-**
**రెడ్స్ స్వచ్ఛంద డైరెక్టర్ భానుజ..** శ్రీ సత్యసాయి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కార్మికులుగా పనిచేస్తున్న బాల బాలికలను వెట్టి చాకిరి నుంచి విముక్తి చేయడానికి కమిటీలు ఏర్పాటు చేస్తామని రెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ భానుజా పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం పుట్టపర్తి లోని రెడ్స్ కార్యాలయంలో వెట్టి చాకిరి విముక్తి పై చర్చ వేదిక నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాది బాలసుందరితో పాటు, వెంకట గారి పల్లి, కప్పల బండ, రాచువారిపల్లి సర్పంచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భానుజా మాట్లాడుతూ బాల్య వివాహ విముక్తి రథయాత్ర నేడు కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభం అయిందని, బాల్య వివాహాలను నిరోధించడంతోపాటు వ్యక్తి చాకిరీ నుంచి బాల బాలికలను నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గృహాలలో బాల బాలికలతో వెట్టి చాకిరీ చేయించుకోవడం నేరం అని, వెట్టి చాకిరీ విముక్తి కోసం జిల్లా కేంద్రంలో కమిటీని ఏర్పాటు చేసి కమిటీ ద్వారా జిల్లాలో అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్మిక శాఖను ఇందులో భాగస్వామ్యం చేసి అనుభవజ్ఞులైన వారితో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## నా శ్వాస ఉన్నంతవరకు
# దుర్గం ప్రజలతోనే ఉంటా!

**అరాచకాలకు నిలయం వైసిపి పార్టీ**
**ప్రజలను పక్కదారి పట్టించేందుకే జగన్, అంబటి రాంబాబు డ్రామా**
**ఎంపీగా ఉన్న కాల్వ శ్రీనివాసులు నిధులు తెచ్చి జిల్లాని అభివృద్ధి చేశారు**
**మాజీ ఎంపీ రంగయ్య చదువుకున్న సంస్కారం లేదు - ఎమ్మెల్యే సురేంద్రబాబు**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజలకు నా శ్వాస ఉన్నంతవరకు అందుబాటులో ఉండి సేవలు చేస్తానని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రజావేదికలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, అరాచకాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలయంగా మారిందని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలను పక్కదారి పట్టించేందుకే జగన్ రెడ్డి అంబాటి రాంబాబుతో చంద్రబాబుపై దుర్భాషలాడించే గ్రామాలను మొదలుపెట్టారని మండిపడ్డారు. ప్రజల కోసం అధికార పార్టీలను నిలదీయడానికి ప్రతిపక్ష పార్టీలు ఉండాలి కానీ, రాష్ట్ర ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని 11 సీట్లతో ప్రతిపక్ష హోదాను ప్రజలు కోల్పోయేటట్లు చేసిన బుద్ధి రాలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో కులాల మధ్య చిచ్చుపెట్టేది జగన్ రెడ్డి అని ఎమ్మెల్యే మండిపడ్డారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య పెద్దపెద్ద చదువులు చదువుకున్నానని గొప్పలు చెప్పుకోవడమే తప్ప ఆయనకు సంస్కారం ఎక్కడ ఉందని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ ఎంపీగా ఉన్న కాలు శ్రీనివాసులు అనంతపురం జిల్లాకు ఎన్నో నిధులు తెచ్చి అభివృద్ధికి బాటలు వేశారని ఈ ప్రాంతాన్ని ప్రాజెక్టులు తెచ్చి ప్రాంత అభివృద్ధికి కాలు శ్రీనివాసులు అభివృద్ధి చేశాడనికొనియాడారు. కానీ గత ఐదేళ్లుగా మాజీ ఎంపీ తలారి రంగయ్య ఏమి నిధులు తెచ్చారు ఏమి అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే మాజీ ఎంపీ పై మండిపడ్డారు. తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు తయారీలో ఆవు నెయ్యి స్థానంలో కల్తీ చేశారని సిబిఐ సిట్ చెప్పిన తర్వాత దాన్ని కప్పిపుచ్చుకునేందుకే జగన్ రెడ్డి ఇలాంటి దుర్మార్గులతో దుర్భాషలాడిస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. జోగి రమేష్ ను జైల్లో పెట్టిన బుద్ధి లేకుండా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య అభివృద్ధిని చూసి ఓర్వలేక మాపై అవాకులు చవాకులు పేలుస్తున్నారని, ఇలాంటివన్నీ మానుకొని అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. పట్టణంలో పట్టాభిరామ స్వామి బ్రహ్మోత్సవాలకు మహిళలు స్వచ్ఛందంగా వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు అంటే కూటమి ప్రభుత్వం మహిళలకు ప్రజలకు ఎంత భద్రత కల్పిస్తుందో ఇదే నిదర్శనం అన్నారు. త్వరలో కోల్డ్ స్టోరేజ్ తో పాటు వ్యవసాయ అనుబంధ పరికరాల మన ప్రాంతానికి కావాలని మంత్రి అచ్చం నాయుడుకు చెప్పగా వెంటనే స్పందించి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు పై దుర్భాషలాడిన అంబాటి రాంబాబు ను రాష్ట్ర మహిళలే కొట్టి తరిమెందుకు సిద్ధంగా ఉన్నారని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైపి రమేష్,మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ లక్ష్మీదేవి, మున్సిపల్ చైర్పర్సన్ గౌతమి, నారాయణస్వామి పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## తాడిమర్రి గ్రామీణ ప్రాంతంలో
# చీని (బత్తాయి) తోటల పరిశీలన

**సిట్రస్ బ్రౌన్ స్కేల్ పురుగుపై రైతులకు అవగాహన కల్పించిన రామిశెట్టి శివ శంకర్**



**తాడిమర్రి మేజర్ న్యూస్ ;-** గ్రామీణ ప్రాంత రైతు సోదరుల విన్నపం మేరకు చీని (బత్తాయి) తోటలను స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.ఎస్.ఎస్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.ఎస్.ఎస్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలోని బత్తాయి తోటల్లో సిట్రస్ బ్రౌన్ స్కేల్ క్రిమి ప్రధానంగా మొక్కల ప్రధాన కాండం మరియు కొమ్మలపై గుర్తించబడినట్లు తెలిపారు. ఈ పురుగు మొక్క రసాన్ని పూర్తిగా పీల్చివేయడం వల్ల తక్కువ కాలంలోనే చెట్టు బలహీనమై పూర్తిగా ఎండిపోయి చనిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ పురుగు కనిపించిన వెంటనే రైతులు సూర్య పుత్ర (2 మి.లీ/లీటరు)నీటిలో కలిపి మొక్క ప్రధాన కాండం, కొమ్మలకు పూర్తిగా తడిచే విధంగా పిచికారీ చేయాలని సూచించారు.అలాగే ముందస్తు నివారణ చర్యలుగా క్లోరిపైరిఫాస్ 50 (2 మి.లీ/లీటరు), వేప నూనె / పెస్ట్ ఆయిల్ (2 మి.లీ/లీటరు), కాపర్ ఆక్సీక్లోరైడ్ (2 గ్రా/లీటరు) మరియు సూర్య పుత్ర (2 మి.లీ)కలిపి పెయింట్ బ్రష్ సహాయంతో మొక్క ప్రధాన కాండానికి పట్టించాలని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన రైతు సమావేశంలో ఆయన పలు కీలక సలహాలు అందించారు పోలుసు పురుగు నివారణకు మొక్కల గుబురుకు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలి. తోట చుట్టూ మరియు తోట మధ్యలో పూల మొక్కలు నాటాలి. మొక్క పాదుల వద్ద చీమలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తోట పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి.తోటలో తిరుగుతూ మొక్క ప్రధాన కాండం, కొమ్మలు, ఆకులు, కాయల వెనుక భాగాన్ని క్రమం తప్పకుండా పరిశీలించాలి.ప్రతి ఎకరాకు పది మొక్కల చొప్పున జిగ్‌జాగ్ పద్ధతిలో తోటను పరిశీలించాలి.అలాగే మొక్కల శక్తి తగ్గకుండా డ్రిప్ ద్వారా జింక్, ఐరన్, బోరాన్, కాపర్ వంటి సూక్ష్మ పోషకాలు మరియు ప్లాంట్ గ్రోత్ ప్రమోటర్లు అందించాలని సూచించారు. అవసరమైతే డ్రిప్ ద్వారా ఇవ్వడం వల్ల వేరుకుళ్ళు వంటి సమస్యలు కూడా నివారించవచ్చని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో ప్రభాకర్ , కాటమయ్య వెంకట రెడ్డి , లక్ష్మనమూర్తి , చలపతి , గంగాధర్ , కన్నప్ప తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్సీపికి
# కార్యకర్తలే ప్రాణం

**– నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప**

**మడకశిర, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీకి కార్యకర్తలే ప్రాణమని వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు.రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ వజ్ర భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హిందూపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంస్థాగత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్త ఈరలక్కప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామస్థాయిలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామస్థాయిలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గుర్తించి,వారిని ప్రోత్సహిస్తామన్నారు. గ్రామస్థాయి కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు ఇచ్చి,వారికీ పార్టీ లో సమూచిత స్థానం కల్పిస్తామన్నారు. జగనన్న ప్రభుత్వంలో వై ఎస్ ఆర్ సీపీ నాయకులు,కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామన్నారు.కూటమి ప్రభుత్వం లో గ్రామాలలో ఎక్కడా కూడా అభివృద్ధి కనిపించడం లేదన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు విసికెత్తిపోయారన్నారు.సీఎం చంద్రబాబు నాయుడుకు ఉన్న ఏకైక నైపుణ్యం నిజాన్ని అబద్ధంగా, అబద్ధాన్ని నిజంగా చిత్రించడమేనన్నారు.మాజీ సీఎం



జగన్మోహన్ రెడ్డి పాలనలో 17 ప్రైవేట్ మెడికల్ కళాశాల తెస్తే, చంద్రబాబు వాటిని అమ్ముకుంటున్నాడన్నారు.జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయడంతోపాటు వినూత్న పథకాలు ప్రవేశపెట్టాడన్నారు. నేడు వృద్ధాప్య పెంక్షన్ పంపిణి చేయడం తప్ప మరే సంక్షేమ పథకం ప్రజలకు అందే పరిస్థితి లేదన్నారు.గతంలో వాలంటీర్లు ఇచ్చే పెన్షన్ ని పంపిణీ చేసేవారని కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో నాయకులు పంపిణీ చేస్తుంటే తీసుకునే వాళ్ళు మాకు ఇదేం కర్మ రా అనుకుంటున్నారన్నారు. రాష్ట్రం లో ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.., ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగన్ మోహన్ రెడ్డి కచ్చితంగా ముఖ్య మంత్రి అవ్వడం ఖాయమన్నారు.కష్ట కాలంలో వైఎస్ఆర్ సీపీ పార్టీలో ఉన్న నాయకుల కు, కార్యకర్తలకు రాబోయే రోజుల్లో పెద్దపేట వేసి, వారిని గౌరవిస్తామని ఈ సందర్భంగా సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి , జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఉషశ్రీ చరణ్, శ్రీ చల్ల మధుసూదన్ రెడ్డి, శ్రీ జీను మహేష్ కుమార్, నియోజకవర్గ పరిశీలకులు శ్రీ రఘునాథ్ రెడ్డి, హిందూపురం సమన్వయకర్త దీపికా వేణు,సమన్వయ కర్త ఈరలక్కప్ప, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఐదు మండలాల కన్వీనర్లు, మండల పరిశీలకులు,పంచాయతీ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

## తేరు కింద పడి వ్యక్తి మృతి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మండలంలోని హొస గుడ్డం గ్రామానికి చెందిన కురుబ అంబన్న కుమారుడు కురుబ సతీష్ (35) ఆదివారం రాత్రి కర్ణాటక ప్రాంతంలో జరిగిన జాతరలో తేరు కింద పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే కర్ణాటక రాష్ట్రంలోనే సండూరు తాలూకా డి.అంతాపురం గ్రామంలో ఆదివారం మలేమ్మ దేవి జాతర మహోత్సవం ఉన్నందున స్వగ్రామమైన వసగుడ్డం నుండి కురుబ సతీష్ కుటుంబ సమేతంగా ఆ జాతరకు వెల్లడం జరిగినది ఈ సందర్భంగా ఆదివారం సాయంకాలం పెద్ద ఎత్తున జన సందోహం మధ్య జాతరను ప్రారంభించారు తేరు లాగే సమయంలో అక్కడే తేరు సమీపంలో కురుబ సతీష్ కూడా ఉన్నాడు ఈ సమయంలో కురుబ సతీష్ ప్రమాదవశాత్తు ఆ తేరు చక్రాల కింద పడిపోవడం జరిగినది ఆ తేరుకు సంబంధించి ఒక చక్రం సతీష్ పైకి ఎక్కడం జరిగినది ఈ ప్రమాదంలో సతీష్ తీవ్రంగా గాయపడ్డాడు వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు స్థానికులు హుటాహుటిన చికిత్స కోసం తోరనగల్లు ఆసుపత్రికి తరలించడం జరిగినది..ఈ సమయంలో చికిత్స పొందుతూ సతీష్ మృతి చెందాడు మృతుడు సతీష్ కు భార్య రూప ఒక కూతురు ఒక కుమారుడు సంతానం కలరు. దీనిపై కర్ణాటక పోలీసులు కేసు నమోదు చేయడం జరిగినది పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామమైన వసగుడ్డం గ్రామానికి కుటుంబ సభ్యులు తీసుకురావడం జరిగింది..

## శివరాత్రి ఏర్పాట్ల కోసం సమావేశం

**లేపాక్షి మేజర్ న్యూస్ :-** మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి వీరభద్ర ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 14 నుండి 18 వరకు జరగనున్నాయి.ఈ ఏర్పాట్ల గురించి చర్చించడానికి గ్రామస్తులతో కలిసి నేడు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈవో నరసింహమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు, ప్రజలు ఉదయం 11 గంటలకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని వారు కోరారు.

## ఉచిత న్యాయ సేవలను
# సద్వినియోగం చేసుకోండి

**– మాజీ సైనికులకు డిఎల్ ఎస్ ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎన్. రాజశేఖర్ విజ్ఞప్తి**

**అనంతపురము మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా మాజీ సైనికులు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి ఎన్. రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం నగరంలోని ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో జెడ్ ఎస్ డబ్ల్యూ ఓ తిమ్మప్ప తో కలిసి వీర్ పరివార్ సహాయత యోజన పథకం ద్వారా నల్సా ఆదేశాల మేరకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్యర్యంలో నిర్వహించిన లీగల్ సర్వీసెస్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డిఎల్ ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి ఎన్. రాజశేఖర్ మాట్లాడుతూ గత ఆగస్ట్ 15 న జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను జిల్లా జడ్జి భీమా రావు ప్రారంభించారని, ప్రతి శనివారం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో డీ ఎల్ ఎస్ ఏ ద్వారా ఒక అడ్వోకేట్ , లీగల్ అసిస్టెంట్ తో మాజీ సైనికులకు ఉచిత న్యాయ సేవలను అందిస్తున్నామని, ఈ కార్యక్రమం జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఉచిత న్యాయ సేవలను ఇంకా ఎక్కువ మంది మాజీ సైనికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా ఇబ్బంది ఉన్న మాజీ సైనికులకు, వీర నారీలకు డీ ఎల్ ఎస్ ఏ ద్వారా ఉచితంగా అడ్వొకేట్ ను కూడా ఏర్పాటు



చేస్తామని ఆయన తెలిపారు. జెడ్ ఎస్ డబ్ల్యూ ఓ తిమ్మప్ప మాట్లాడుతూ మాజీ సైనికులకు ఉచిత న్యాయ సేవలను అందిస్తున్న జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జికి ధన్యవాదాలు తెలిపారు. అయితే లీగల్ సర్వీస్ అథారిటీ తరఫున ప్రతి నెలా ఒక అడ్వకేట్ ను మార్చకుండా కనీసం మూడు నెలలకు ఒక అడ్వకేట్ ను మారిస్తే మాజీ సైనికులకు వారి సమస్యల పరిష్కారానికి మరింత సహాయపడుతుందని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అనంతపురము జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ , సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లు ప్రతి సోమవారం అనంతపురం, పుట్టపర్తి కలెక్టరేట్ ల లో పీజీఆర్ఎస్ సందర్భంగా భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ లను నిర్వహిస్తున్నారని , మాజీ సైనికులు కూడా రెవిన్యూ క్లినిక్ లను సద్వినియోగం చేసుకుని వారి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను సద్వినియోగం చేసుకోవాలని మాజీ సైనికులకు ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ సదస్సులో మాజీ సైనికుల సంఘం నాయకులు కెప్టెన్ షేకన్న, విశ్వేశ్వర రావు, అనంతపురము, శ్రీ సత్య సాయి జిల్లా నుండి మాజీ సైనికులు, వీర నారీలు, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ క్లినిక్ ద్వారా సమస్యలు పరిష్కారం



**లేపాక్షి మేజర్ న్యూస్ :-** జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ క్లినిక్ ద్వారా రైతులకు సత్వరమే సమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ సౌజన్య లక్ష్మి పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా సమస్య పరిష్కారం చేసి పత్రాలను అందించడం జరిగింది. కల్లూరు, సిరివరం, కంచి సముద్రం, తదితర గ్రామాల నుంచి రైతులు రెవెన్యూ క్లినిక్ కొరకు రావడం జరిగిందని ఆమె తెలిపారు, పరిష్కారం చేసి కలెక్టర్ శ్యాం ప్రసాద్ , జాయింట్ కలెక్టర్ భరద్వాజ్ చేతుల మీదుగా తక్షణమే వన్ బి, అడంగల్ కూడా అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## దివ్యాంగ సర్టిఫికెట్ల జారీను
# సులభతరం చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లాలో దివ్యాంగులకు సర్టిఫికెట్ల జారీలో మరింత సులభతరం చేయాలని చేయాలని బిజెపి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్లో అధికారులకు బిజెపి జిల్లా అధ్యక్షులు కొనుకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్ లు తదితరులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ దివ్యాంగులు అసలే వైకల్యంతో.. సొంత పనులు చేసుకోలేక .. మరోవైపు వివక్షకు గురవుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటివారికి దివ్యాంగ సర్టిఫికెట్లు జారీలో నిబంధనలో షరతులు కఠినంగా చేయడం వల్ల . సర్టిఫికెట్లు కోల్పోయి ప్రభుత్వ పథకాలు కోల్పోవాల్సి వస్తుందని, అధికారులు పునరాలోచించి.. సర్టిఫికెట్ల జారీలో నిబంధనలను సడలించి సులభతరం చేయాలని బిజెపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత ఇన్కమ్ టాక్స్
# అసెస్మెంట్ సేవలు ప్రారంభం

**కదిరి, మేజర్ న్యూస్:** యుటిఎఫ్ కదిరి డివిజన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎన్జీవో హోం నందు ఇన్కమ్ టాక్స్ అసెస్మెంట్ సేవలు ప్రారంభించారు. రోజు సాయంకాలం 6:00 నుండి 8:30 వరకు ప్రతిరోజు ఉద్యోగ, ఉపాధ్యాయలకు ఇన్కమ్ టాక్స్ ఆన్లైన్, ఆఫ్లైన్ సేవలు ఈ సంవత్సరం కూడా ఉచితముగా అసెస్మెంట్ చేసి ప్రింట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉపయోగించు కోవాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు డి. శ్రీనివాసులు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మల్లికార్జున, రవివర్ధన్ రెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చెన్నూర్ తాహెర్ వలి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సునీల్ కుమార్, జిల్లా మున్సిపల్ కమిటీ కన్వీనర్ మధుసూదన్, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి,జిల్లా క్రీడల కన్వీనర్ ఆజంబాషా, సంతోష్ కుమార్,హనీఫ్, మనోహర్, ఖాజా మోహియోద్దీన్, బ్రహ్మేంద్ర, భార్గవ, హనీఫ్ ఖాన్,రెడ్డి రాజేష్, రమణ నాయక్,మదన్ మోహన్ రెడ్డి,సుధాకర్,ఫయాజ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## మొక్కుబడిగా గ్రీవెన్స్

**డుమ్మా కొడుతున్న ప్రధాన శాఖల అధికారులు**





**కుందుర్పి( మేజర్ న్యూస్)** ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక మండలంలో మొక్కుబడిగా సాగుతుంది.అందుకు హాజరు కావలసిన వివిధ శాఖల అధికారులు కనీసం సగం మంది కూడా గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరు కాకపోవడంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం తూతూ మంత్రంగా కొనసాగుతుంది. ప్రతిగ్రివియన్స్ లోనూ రెవెన్యూ విద్యా వైద్య ఉపాధి హామీ పట్టుశాఖ, ఐకెపి అంగన్వాడి శాఖల మినహాయించి మిగతా శాఖలు అప్పుడప్పుడు చుట్టాచూపుగా వస్తున్నారు. వారంలో ఒకసారి జరిగే గ్రీవెన్స్ కి ముఖ్యమైన శాఖల అధికారులు రాకపోగా, కొన్ని శాఖల అధికారులు కేవలం సంతకాలు మాత్రమే చేసి బయటకు వెళ్లిపోతున్నారు. గ్రీవెన్సుకు దూమ్మ కొడుతున్న అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతోనే అధికారం నిర్లక్ష్యం మరింత ఎక్కువైందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనాపటికి గ్రీవెన్స్ డుమ్మాకొడుతున్న నిర్లక్ష్యపు అధికారులపై ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటే తప్ప ప్రజా సమస్యల పరిష్కారం ఒక కొలిక్కిరాదనే విమర్శలు లేకపోలేదు.

# సీఎం చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు సీఎం చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు పై ఫైర్ అయినా మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్నం చేసి అంబటి ఒక ఆంబోతు మరియు అంబాటి డౌన్లోడ్ అంటూ నినాదాల తో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ సభ్య సమాజంలో తలదించుకునే లాగా ప్రవర్తించిన వైసిపి నాయకుడు అంబటి రాంబాబు పై తీవ్రంగా ఖండిస్తూ అంబటి డౌన్ డౌన్ అంటూ దిష్టిబొమ్మను దగ్నం చేశారు ఈ కార్యక్రమం లో గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్ లాయర్ శివకుమార్ క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర శేఖర్ బుదిపల్లి జయ రామప్ప మాజీ ఎంపీటీసీలు భోజరాజు ప్రకాష్ వెంకటేష్ రాజన్న మాజీ సర్పంచ్ నారాయణప్ప బాదేపల్లప్ప కరికెర స్వామి దాసరపల్లి నాగరాజు తిప్పేస్వామి వి చంద్రశేఖర్ జనసేన మండల అధ్యక్షులు మంజునాథ్ నాగరాజ్ జయన్న జగదీష్



వరప్రసాద్ జానీ గంగాధర్ జయన్న శ్రీరామప్ప రామంజి నాగరాజ్ ఫీల్డ్ అసిస్టెంట్లు గుడిబండ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో మండల కన్వీనర్

**పరిగి మేజర్ న్యూస్:** మండలంలోని 14 పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ పరిగి మండల కన్వీనర్ ఎస్ ఎన్ గోవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పెనుగొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెనుగొండ ఎమ్మెల్యే /బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రి సవితమ్మ పరిగి మండలం కన్వీనర్ గోవింద్ రెడ్డికి కార్యాలయంలో అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పరిగి మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మహేశ్వరావు తిమ్మారెడ్డి మారుతీ నాగభూషణం కాపుసెట్ల సంజీవరాయప్ప జులా రెడ్డి మోద శివ గంగాధర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## మరూరు ఎస్సీ కాలనీకి ప్రత్యేక స్మశాన వాటిక కేటాయించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాప్తాడు మండలం మరూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులకు ప్రత్యేక స్మశాన వాటిక కేటాయించాలని సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డిఓ కేశవ నాయుడుకు ఎమ్మార్పీఎస్ ఎంఎంఎస్ కమిటీ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. చెన్నకేశవులు మాట్లాడుతూ మారూరు గ్రామంలో ఎస్సీలకు స్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్నామనీ, ఎవరైనా మృతి చెందితే పూడ్చుకోవడానికి స్థలం లేక శవాన్ని ఊరి లోపల నుంచి ఎత్తుకొని పోయేటప్పుడు అగ్రవర్ణ కులస్తులు .. కుల వివక్షత చూపడం అనేక ఇబ్బందులకు గురి గురి చేస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆర్డీవో స్పందిస్తూ ఎస్సీ కాలనీవాసులకు ప్రత్యేక స్మశాన వాటికకు .. సలాం కేటాయించాలని తహాసిల్దార్ ను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎంఎస్ రాప్తాడు మండల అధ్యక్షులు సి నగేష్ , ఉపాధ్యక్షులు టీ కరుణాకర్, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపే పేలుబండలో కురుక్షేత్ర-శ్రీకృష్ణ సందాన నాటక ప్రదర్శన

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పేలుబండ గ్రామం నందు శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి కృప పోషిత నాటక మండలి ఆధ్వర్యంలో బుధవారం ఈనెల నాలుగవ తేదీ న రాత్రి 9 గంటలకు కురుక్షేత్ర శ్రీకృష్ణ సంధాన అనే కన్నడ భాష నందు నాటక ప్రదర్శన ఉంటుందని నాటక మండలి కమిటీ సభ్యులు తెలిపారు. వారు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం తుమకూరు పట్టణంలో పేరుగాంచిన నూతన శ్రీ బసవేశ్వర డ్రామా సీనరీ మరియు డిటిఎస్ సౌండ్ సిస్టం ధ్వనిలతో జుమ జుగిసివ విద్యుత్ దీప అలంకరణతో భవ్య నాటక రంగ మందిరమున నందు గత ఆరు నెలలుగా నిరీక్షణ తో ఎదురుచూస్తున్న కురుక్షేత్ర నాటక ప్రదర్శన తో పేలుబండ గ్రామ ప్రజల సహకారం తో




పండగను తలపించేలా బుధవారం ఉంటుందని ఈ కళాభిమానుల నాటక ప్రదర్శనను వీక్షించి కనులకు విందు చేసుకోవాలని గ్రామ చుట్టుపక్కల ఉన్నటువంటి నాటక కళాభిమానులు ఎక్కువ సంఖ్యలో హాజరుకావాలని వారు ప్రత్యేకంగా కోరారు. అలానే నియోజకవర్గ అన్ని పార్టీలకతీతంగా ఉన్నటువంటి ప్రముఖ రాజకీయ నాయకులు మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి, శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండమల తిప్పేస్వామి, వైకాపా సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప మరియు పోలీసు సిబ్బంది వారిని ప్రత్యేకంగా నాటక మండలి సభ్యులు ఆహ్వానించినట్లు వారు తెలిపారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం



**లేపాక్షి మేజర్ న్యూస్:** – మండలం పరిధిలోని పులమతి గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి, స్థానిక సచివాలయం వద్ద విద్యార్థులందరూ మానవహారంగా ఏర్పడి మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించడమైనది. అలాగే మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై నినాదాలు చేయడం జరిగింది. ఆ తరువాత పాఠశాలలో విద్యార్థులందరికీ మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జీ.వి. సుబ్బారావు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడడం వలన శారీరక మానసికమైనటువంటి సమస్యలు ఏర్పడి భవిష్యత్తు దెబ్బతింటుందని కాబట్టి విద్యార్థులందరూ ఆరోగ్యంగా క్రమశిక్షణను పాటిస్తూ చదువు పైన దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దీనికి సంబంధించి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ముఖ్యపాత్ర వహించి విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు,స్థానిక మహిళా పోలీస్ భార్గవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సౌజన్య , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కేంద్రబడ్జెట్ లో ఏపీకి తీరని ద్రోహం

### నిరసించిన సీపీఎం నాయకులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు తీరని ద్రోహం చేసిందని, ఈ బడ్జెట్ సామాన్యుడికి ఏ రకంగాను మేలు చేసేదిగా లేదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి. మల్లికార్జున వ్యాఖ్యానించారు. కేంద్రబడ్జెట్ లో ఏపీ కి జరిగిన అన్యాయం పై సీపీఎం నాయకులతో కలిసి సోమవారం నిరసన ర్యాలీ చేపట్టారు. పట్టణంలోని శాంతినగర్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడే బళ్లారి రహదారిపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్లో కార్మికులు, కష్టజీవులు, స్కీం వర్కర్ల గురించి గాని, వారి సమస్యల గురించి గాని ప్రస్తావన లేకపోవడం భాధాకరమన్నారు. రూ.26 వేల వేతనం ఇవ్వాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నా, వారి ప్రస్తావన చేయకపోవడం అన్యాయం అన్నారు. బడ్జెట్ లో రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నా, కూటమి భాగస్వామ్యులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గాని, కేంద్ర మంత్రులు గాని స్పందించక పోవడం విచారకరమన్నారు. ఏపీ అభివృద్ధికి నిధులు కెటాయించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగరాజుతో పాటు మధు, తిమ్మరాజు, వంకృష్ణ, రమేష్, కృష్ణ నాయక్, బాబు, తిప్పేస్వామి, ఆంజనేయులు, అశోక్, రామంజి, బాలు, ఎస్ఎఫ్ఐ వలి తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో ఎస్సీ ఎస్టీలకు తీవ్ర అన్యాయం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో ఎస్సీ ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆలిండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం విఎం రవిశంకర్ విమర్శించారు. సోమవారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేంద్ర బడ్జెట్ రూ. 53 లక్షల కోట్లు కాగా, సాంఘిక సంక్షేమానికి కేవలం మూడు లక్షల 37వేల కోట్లు కేటాయింపులు జరిపి ఎస్సీ ఎస్టీలకు కేటాయింపుల లో తీవ్ర అన్యాయం చేసిందని అసంతృప్తిని వ్యక్తం చేశారు.



జనాభా ప్రాతిపదికన ఎస్సీ ఎస్టీల సంపూర్ణ అభివృద్ధికి మొత్తం బడ్జెట్లో 22 శాతం మేరకు 11. 6 లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఆరు సంవత్సరాల నుంచి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు జరపాలని ఢిల్లీలోని కేంద్ర మంత్రులను , పార్లమెంట్ సభ్యులను కలిసి జనాభా ఆధారంగా కేటాయింపులు సంపూర్ణంగా జరిగేలా కేంద్ర ప్రభుత్వాన్ని కోరే విధంగా పార్లమెంటులో సభ్యులు లేవనత్తాలని ఆయన కోరారు. బడ్జెట్ పై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి ఎస్సీ ఎస్టీ లకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిటివో బి. ఎన్. సుబ్బన్న పాల్గొన్నారు

## నరసింహయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ ::** కర్ణాటక రాష్ట్రం పావగోడ పట్టణానికి చెందిన అలిమినేని నరసింహయ్య ను ఎమ్మెల్యే సురేంద్రబాబు పరామర్శించారు. నరసింహయ్య అనారోగ్యంతో గత కొద్ది రోజుల నుండి బాధపడుతున్న విషయం ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలుసుకొని వారి స్వగ్రామానికి వెళ్లి నరసింహయ్యను పరామర్శించారు. అనంతరం నరసింహయ్య ఆరోగ్యంగా తొందరగా కోలుకోవాలని, ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే సురేంద్రబాబు విశ్రాంతిని తీసుకొని తొందరగా కోలుకోవాలని సూచించారు.



# కాంగ్రెస్ గడప దాటిన యూత్ ప్రెసిడెంట్.. టిడిపిలో ఘన స్వాగతం

## -ఉద్దిప్ సింహాతో పాటు 50యువత, మల్లికార్జునపల్లికి చెందిన 14 కుటుంబాలు టీడీపీలో చేరిక



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని, పార్టీలోకి వచ్చే ప్రతి ఒక్కరు కూడా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.సోమవారం ప్రజావేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, రాష్ట్ర విభిన్న ప్రతిభా వంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ గడుపుడి నారాయణ స్వామి చేతుల మీదుగా విభిన్న ప్రతిభా వంతుల అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ఉద్దిప్ సింహాతో పాటు 50 మంది యువత, రూరల్ మండలం మల్లికార్జునపల్లి గ్రామం వైసీపీకి చెందిన మాజీ సర్పంచ్ యాదవ బూదెప్ప, పెద్దింటి శివచిత్ర, గొల్ల ప్రభాకర్, పెద్దింటి బొజ్జప్ప, పెద్దింటి శివ చిత్తప్ప, యాదవ ధనుంజయ, గొల్ల బోరప్ప, పెద్దింటి మలింగ, పెద్దింటి సుధాకర్, పెద్దింటి బొజ్జప్ప (మున్నా), పెద్దింటి చిత్తప్ప, పెద్దింటి జలంధర్, పెద్దింటి శీనప్ప, యాదవ తరుణ్ లతో కలపి 14 కుటుంబాలు పసుపు కండువా కప్పుకుని పార్టీలోకి చేరారు.. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, మార్కెట్ యాడు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి, కళ్యాణదుర్గం మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ళ వెంకటేషులు, బీఎస్ ఎన్ ఎల్ అడ్వైసరి కమిటీ మెంబర్ అమరా రామ్మోహన్ చౌదరి, పార్లమెంట్ కార్యదర్శి షామీర్, మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ డీకే రామాంజనేయులు, తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి అనిల్ చౌదరి, సింగిల్ విండో అధ్యక్షుడు మల్లిపల్లి నారాయణ, మార్కెట్ యార్డు డైరెక్టర్లు కుబేర్ యాదవ్, ధను నాయక్, దొణస్వామి, గురుప్రసాద్, కామక్కపల్లి నాగరాజు, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, గోళ్ళ బొజ్జన్న, ఆకుల రహిమాన్, ఇటుకల రామాంజనేయులు, మునీర్, గోపాల్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు





మాట్లాడుతూ యువ నాయకులు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి కార్యకర్తను గుర్తించి కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇస్తున్నారని, అలాగే కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు కళ్యాణదుర్గం ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షతులై పార్టీలోకి చేరుతున్నారని, ఇక కళ్యాణదుర్గం మండలం మల్లికార్జున పల్లి గ్రామంలో వైసీపీ ప్రభుత్వంలో ఒక నాయకుడు ఏకంగా మహిళా సంఘాలకు ఇచ్చే స్త్రీ నిది సొమ్ము మొత్తం స్వాహ చేసిన ఘటనతో ఆ గ్రామానికి చెందిన మహిళలు బ్యాంకు వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేశారని, ప్రస్తుతం నిధుల దుర్వినియోగం జరగడం పై ఇప్పటికే 18 మహిళా సంఘాలను ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ లో ఉంచిందని అందుకు తాము ప్రభుత్వం దృష్టికి జరిగిన పరిణామాలపై విన్నవించగా ముగ్గురు సభ్యులతో కమిటీ వెయడం జరిగిందని త్వరలోనే నిజాలు వెలికి తీసి నగదు రికవరీ చేసి ఆ మహిళా సంఘాలకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు..

# రాష్ట్ర బిజెపి యువమోర్చా కార్యదర్శిగా ఉదయ్ కుమార్ నియామకం

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర బిజెపి యువ మోర్చా కార్యదర్శిగా హిందూపురం పట్టణానికి చెందిన ఉదయ్ కుమా ర్ ను నియమించినట్లు రాష్ట్ర బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు సునీల్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఉదయ్ కుమార్ తెలిపారు,ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి సిద్ధాంతాలను అనుసరించి పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశానని తన



కష్టానికి ఫలితంగా రాష్ట్ర బిజెపి యువ మోర్చా కార్యదర్శిగా నియమించడం సంతోషమని పార్టీ ఆశయానికి అనుగుణంగా ముందుకెళతానని తెలిపారు, ఒక సామాన్య కార్యకర్త అయిన నన్ను రాష్ట్ర బిజెపి యువ మోర్చా కార్యదర్శిగా నియమించడానికి సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి,మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా బిజెపి అధ్యక్షుడు శేఖర్ స్వామి, సీనియర్ బిజెపి నాయకుడు మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి హిందూపూర్ నియోజకవర్గం బిజెపి నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపిన ఉదయ్ కుమార్.

# ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో చర్మకారులకు దుస్తుల పంపిణీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సంత్ గురు రవిదాస్ జయంతి వేడుకలను పురస్కరించుకొని బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని టవర్ క్లాక్ వద్ద చెప్పులు కుట్టుకునే చర్మకారులకు దుస్తులను, సంత్ రవిదాస్ చిత్రపటాన్ని బిజెపి నాయకులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు హాజరై చర్మకారులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు యం శాంతకుమార్ ,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మలోబులు , మీడియా ఇంచార్జ్ ప్రసాద్ , జయలక్ష్మి ,ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాగేంద్ర ,యువ మోర్చా అధ్యక్షుడు తేజ , సమీర్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా యువ నాయకుడు కొట్నూరు చంద్ర జన్మదిన వేడుకలు

**పరిగి మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి యువ నాయకుడు కోట్నూరు చంద్ర పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. హిందూపురం రూరల్ పరిధిలోని కోట్నూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పరిగి మండలానికి చెందిన రెబల్ రాజేష్ ముదిరెడ్డిపల్లి లోకేష్ పాల్గొని కేక్ కట్ చేసి యువ నాయకునికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అందరికీ అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సేవలో మమేకమవుతూ కోట్నూరు చంద్ర అనేది పేరు కాదు మా గుండె చప్పుడు వర్ధిల్లాలి కోట్నూరు చంద్ర నాయకత్వం వర్ధిల్లాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో రెండు వందలమంది అభిమానులు పాల్గొన్నారు.



# 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున పిలుపు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కార్మికులను బానిసలుగా మార్చడానికి కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 12వ తేదీన చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున పిలుపునిచ్చారు. స్థానిక కొలిమి బజార్ లో ఉన్న సీపీఐ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కెటాయించాలని, ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటిత కార్మికులకు పీఎఫ్, ఇఎస్ఐ, ఇన్సురెన్స్ తో కూడిన సమగ్ర చట్టం తేవాలని, విద్యుత్ సవరణ బిల్లు, గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తదితర డిమాండ్లతో సమ్మె చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కావున అన్ని కార్మిక సంఘాలు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొ్రేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఏపీ రైతుసంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, సీపీఎం పట్టణ కార్యదర్శి రవి, ఏఐవైఎఫ్ తాలూకా కోశాధికారి నాగయ్య, భాను, మున్న తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ డిమాండ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో రాయలసీమ పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలని జగదీష్ డిమాండు చేశారు. సోమవారం అనంతపురంలోని సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామితో కలిసి జగదీష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగ్లో నున్న హంద్రీనీవా, హెచ్ఎల్సి కెనాల్ ఆధునీకీకరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, డీపీఆర్ ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. చివరి ఆయకట్టుకు సాగు నీరు చేరాలంటే పిల్ల కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. హంద్రీనీవా ద్వారా 40 టీఎంసీలు, హెచ్ఎల్సి ద్వారా 32 టీఎంసీల నీరు వస్తే రాయలసీమ జిల్లాల్లో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. తాగునీరు, సాగునీరు సమస్యలు పరిష్కారానికి బడ్జెట్లో సరిపడా నిధులు కేటాయించాలని జగదీష్ డిమాండు చేశారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉన్నందుకు జగదీష్ తప్పు పట్టారు రాష్ట్రంలో అనేక జిల్లాలో కరవు నెలకొందని ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ కోసం సిపిఐ బలోపేత ఉద్యమాలు చేయడం జరిగిందని ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తే సిపిఐ ఉద్యమిస్తుందని జగదీష్ పేర్కొన్నారు. అమరావతి నిర్మాణానికి ఇప్పటికే భారీ అప్పులు చేసిన ప్రభుత్వం భవిష్యత్తులో మరింత అప్పులు తెచ్చే ప్రయత్నం చేస్తోందన్నారు. అమరావతిలోనే అభివృద్ధిని కేంద్రీకరిస్తే ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలు ఎలా అభివృద్ధి చెందుతారని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్, కార్పొరేట్ సంస్థలకు భూములు అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 16-18 తేదీల్లో కాకినాడలో జరిగే సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాల్లో భవిష్యత్తు ప్రణాళికను ప్రకటిస్తామని జగదీష్ తెలిపారు.విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.శ్రీరాములు, తలారి నారాయణస్వామి,నగర సిపిఐ సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు పాల్గొన్నారు.



### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు

# టియం రమేష్ హత్యపై నిరసన

– నిందితులు అరెస్టు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యనమల గంగులప్ప ఆధ్వర్యం లో మండల ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కర్నూలు జిల్లా పత్తి కొండ నియోజకవర్గం బొంధిమడుగుల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు టియం రమేష్‌ను కొంతమంది దుం దగులు కాపు ట్రాక్టర్తో గుద్ది, ఇనుపరాడ్లతో తల, ముఖంపై దాడి చేసి హత్య చేయడం జరిగిందన్నారు.ఇలాంటి చర్యలను మానవతావాదులు ప్రజా సంఘాలు అందరూ ఖండిం చాలని,హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి ఆ కుటుంబానికి తగు న్యాయం చేస్తారని మండల ఎమ్మా ర్పీఎస్ నాయకులు తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ హత్యకు బాధ్యులైన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, చట్టపరంగా కఠినచర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



అదేవిధంగా, మృతి చెందిన టియం రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకో వాలని, తగిన పరిహారం అందించి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేం దుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గంగులప్ప,గౌరవ సలహాదారులు రామాంజనేయులు, జవకల నరసింహులు, ప్రధాన కార్యదర్శిదొడ్డప్ప, ఉపాధ్యక్షులు సురేష్, ఉత్తప్ప పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ పై సమగ్ర విచారణ నిర్వహించాలి..

### జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్‌కు వినతి

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** – శ్రీ సత్యసాయి జిల్లాలో స్త్రీ శిశు సంక్షేమ శాఖలో జిల్లా వ్యాప్తంగా అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని,ప్రతిరోజు అనేక పత్రికల ద్వారా వస్తున్నాయని, ఈ అంశాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి సంబంధిత అధికారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి నాయకులు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు విన్నవించారు. ఇప్పటికే అనేక ప్రాజెక్టులలో భారీగా అవినీతి జరుగుతుందని, దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని,ఇటీవల కాలంలోనే ధర్మవరం ప్రాజెక్టులో అనేక సమస్యలు రావడంతో అక్కడున్న అధికారులపై చర్యలు తీసుకున్నారన్నారు. ప్రతినిత్యం అన్ని ప్రాజెక్టుల పైన అవినీతి ఆరోపణలు వస్తున్నాయని,పేద పిల్లలు ,గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందజేయలని చెప్పి ప్రభుత్వాలు కోట్ల రూపాయలు వెచ్చిస్తుంటే వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడుతూ, దొంగ బిల్లులు సృష్టిస్తూ కాజేస్తున్నారన్నారు. నకిలీ ఎంటర్ప్రైజెస్ పేర్లతో దొంగ బిల్లులు సృష్టిస్తూ, లక్షలాది రూపాయలు కాజేస్తున్నారని,వాటికి ఎటువంటి జీఎస్టీ బిల్లులు లేకుండా లక్షల రూపాయలు నిధులు మళ్లిస్తున్నారన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాజెక్టులలో ఆడిట్ నిర్వహించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేష్, సిపిఐ పుట్టపర్తి పట్టణ కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి పన్నువసూళ్లలో ఎంపీడీఓ

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని తూపల్లి కాలనీ నందు సోమవారం ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ సునీతమ్మ ఆధ్వర్యంలో 18 గృహముల నిర్మాణాలపై లబ్దిదారులకు అవగాహన కల్పించారు.అనంతరం మండల కేంద్రంలోని ఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, అక్షర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పన్నులు, నివాసం ఉంటున్న టువంటి గృహాల ఇంటి పన్నులు వసూలు చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివమూర్తి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

### ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును కలిసిన

# టిడిపి ఎస్సీసెల్ నాయకులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ఆదివారం ముదిగుబ్బ మీదుగా వెళుతున్న మడకశిర శాసనసభ్యులు,సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజును మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఎస్సీ కాలనీలు, ఎస్సీలు ఎదుర్కొంటున్న



సమస్యలను, ఆయన దృష్టికి తీసుకునిరాగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు దొరిగల్లు నరసింహ, రాళ్ల అనంతపురం శ్రీనివాసులు, చిన్నకోట్ల నారాయణప్ప, మర్తాడు రమణ, పలువురు ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

### సచివాలయ సిబ్బంది పనితీరును

# పరిశీలించిన డిప్యూటీ ఎంపిడిఓ

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కుటుంబ సర్వే కార్యక్రమాన్ని, సచివాలయ సిబ్బంది పనితీరును మండలంలోని గోపేపల్లి, ఇతర సచివాలయాలను సోమవారం డిప్యూటీ ఎంపీడీఓ హాజీవలి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ, రికార్డుల పనితీరు కుటుంబ సర్వే యొక్క వివరాల నమోదు



కార్యక్రమాలను పరిశీలించారు. ప్రజలు సచివాలయ సిబ్బంది పనితీరును సంతృప్తికరంగా ఉన్నారా? లేదా? అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయం సిబ్బంది పనితీరు సక్రమంగా లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా గ్రామాలలో సర్వే అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి రైతుల సమస్యల పరిష్కారానికి ముందుండాలని వారికి సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని

# సిపిఐ నాయకులు రాస్తారోకో

**ఓడి చెరువు, మేజర్ న్యూస్ :** ఒడిసి మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నుంచి బస్టాండ్ కూడలి వరకు రోడ్డంతా గుంతలమయంగా మారిందని, వెంటనే రోడ్డు మరమ్మత్తు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఐ నాయకులు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో కదిరి -హిందూపురం మెయిన్ రోడ్డు గుంతలమయమైందని దీంతో వాహనదారులు అవస్థలు వర్ణనాతీత మంటూ వాపోయారు. పలువురు వాహన దారులు గుంతలకారణంగా ప్రమాదాల బారినపడ్డారని వాపోయారు. అధికారులు స్పందించి గుంతలను పూడ్చి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపై ఇదే విషయమై మండల రెవెన్యూ



అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి చలపతినాయుడు, జిల్లా సమితి సభ్యులు శ్రీనివాసులు, మండల స్థాయి కార్యదర్శులు రవికుమార్, సుధాకర్, దేవేంద్ర, రామచంద్ర, రేణుక, శాంతమ్మ, తిరుపాల్ నాయక్,వీరప్ప, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### గడప గడపకు పాదయాత్ర' పోస్టర్లను

# ఆవిష్కరించిన జడ శ్రావణ్ కుమార్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ జిల్లాలో చేపట్టనున్న 'గడప గడపకు పాదయాత్ర'గోడ పత్రికలను (పోస్టర్లను) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి మరియు ప్రస్తుత



హైకోర్టు సీనియర్ న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ సోమవారం విజయవాడలోని జైభీమ్ రావ్ భారత్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జడ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. సామాన్య ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు రామప్ప నాయక్ చేస్తున్న ఈ పాదయాత్ర అభినందనీయమని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి గడపకూ అందాలనే లక్ష్యంతో జైభీమ్ రావ్ భారత్ పార్టీ పోరాడుతోందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో పర్యటించి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని రామప్ప నాయక్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ మాట్లాడుతూ.. "ప్రజల కష్టాలను స్వయంగా చూసేందుకే ఈ పాదయాత్ర చేపడుతున్నాను. గడప గడపకూ వెళ్లి సమస్యలను సేకరించి, వాటిపై సమగ్ర నివేదికను రూపొందించి జిల్లా యంత్రాంగానికి అందజేస్తాం. ప్రజల పక్షాన పోరాడటమే మా పార్టీ ప్రధాన ఉద్దేశ్యం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కో కన్వీనర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# డీకే బాబును కలిసిన గంగిరెడ్డి

**తలుపుల, మేజర్ న్యూస్:** బెంగళూరులోని వైఎస్ఆర్సిపి తలు పుల మండల కన్వీనర్ చింతకుంట కృష్ణారెడ్డి (డీకే బాబు) స్వగృహంలో శ్రీ సత్యసాయి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు గంగిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి తలుపుల మండల సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్, యూనస్, తలుపుల వైఎస్ఆర్సిపి నాయకులు రఫీ తదితరులు పాల్గొన్నారు.

### అంబటి రాంబాబు పై చర్యలు తీసుకోవాలని

# పట్టణ సిఐకి టీడీపీ నాయకుల ఫిర్యాదు

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్ల పరుష పదజాలంతో దూషించిన అంబటి రాంబాబు పై చర్యలు తీసుకోవాలని పట్టణ సిఐ



డివి నారాయణరెడ్డి కి టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, కౌన్సిలర్ ఖాసిం,సావిత్రమ్మ,టీడీపీ నాయకులు బహుద్దీన్, రామా నాయుడు, క్రిష్టప్ప, ఎం.ప్రతాప్, పీట్ల రమణమ్మ,ఉమాదేవి ,చాంద్ బాషా, రాయుడు, వినీత్ రెడ్డి, కైఫ్, అజిముల్లా, హైదర్, అతహర్, ఐటిడిపి జె. యస్. మన్సూర్, బద్రీ, హేమంద్ర,రాజా,మహేంద్ర, ఇలాహీ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళల భూములపై దౌర్జన్యం

- చట్టబద్ధంగా కేటాయించిన భూములను పరిశ్రమల పేరిట కబ్జా.
- భూమి వెంటనే వెనక్కి ఇవ్వాలి.
- లేదంటే ఉద్యమం కలెక్టర్ ఆఫీసును ముట్టడి.
- బీఎస్పీ సాకే. వినయ్ కుమార్ హెచ్చరిక



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా, కనగానపల్లి మండలం, దాదులూరు గ్రామానికి చెందిన భూదాన భూముల విషయంలో జరుగుతున్న తీవ్రమైన అక్రమాలపై ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ ధర్మవరం ఇంచార్జ్ సాకే. వినయ్ కుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ..... భూదాన యజ్ఞబోర్డు ద్వారా 2013--14 సంవత్సరాలలో నిరుపేద మహిళలకు చట్టబద్ధంగా కేటాయించిన భూములను పరిశ్రమల పేరిట కబ్జా చేయడం ప్రభుత్వ దౌర్జన్యంగా మారిందన్నారు. హైకోర్టులో డబ్ల్యూ పి నంబర్.3545/2026 కేసు విచారణలో ఉండగానే, ఏపీఐఐసీ / ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్ అధికారులు భూముల్లోకి ప్రవేశించి 600 మామిడి చెట్లను కూల్చివేయడం, గుంతలు తవ్వడం నేరపూరిత చర్య అని తీవ్రంగా ఖండించారు. ఈ అక్రమ చర్యలకు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌తో పాటు సంబంధిత ఇండస్ట్రీస్ అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని వినయ్ కుమార్ స్పష్టం చేశారు. హైకోర్టు పరిధిలో ఉన్న భూములపై పనులు చేయడం స్పష్టమైన కోర్టు అవమానం (కాంటెంప్ట్ అఫ్ కోర్ట్) కిందకు వస్తుందని, భవిష్యత్తులో దీనిపై వ్యక్తిగతంగా కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

**ప్రభుత్వాన్ని నిలదీసిన ఏపీ ఎంఆర్పీఎస్**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ఎంఆర్పీఎస్ నాయకులు కేశగాళ్ళ వెంకటేష్ మాట్లాడుతూ"భూమి ఇవ్వడమా? భూమి తీసుకోవడమా? ప్రభుత్వానికి ఇష్టమొచ్చినట్లు చేస్తారా? భూదాన చట్టాలు పేదలకేనా?" అంటూ ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీశారు.

**బీఎస్పీ,ఏపీ ఎంఆర్పీఎస్ నేతలు ఈ క్రింది డిమాండ్లు.....**

భూదాన యజ్ఞబోర్డు ద్వారా కేటాయించిన భూములపై ఏపీఐఐసీ, ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్ అన్ని పనులు వెంటనే నిలిపివేయాలి అక్రమంగా చేపట్టిన పనులను రద్దు చేసి భూమిని వెంటనే బాధిత మహిళలకు వెనక్కి ఇవ్వాలి బాధితులకు 1-బి, పట్టాదారు పాస్బుక్లు తక్షణమే జారీ చేయాలి. 600 మామిడి చెట్ల ధ్వంసంపై ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సహా బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి, లేదంటే పోరాటం మరింత ఉధృతం ఈ సమస్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే,రెవెన్యూ కార్యాలయాలు, ఏపీఐఐసీ కార్యాలయాల ముట్టడి, జిల్లా స్థాయి ఉద్యమం నుంచి రాష్ట్రవ్యాప్త పోరాటానికి వెళ్తామని బీఎస్పీ, ఎంఆర్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గం కార్యదర్శి హరి రాచర్ల నారాయణ స్వామి మరియు ఎంఆర్పీఎస్ నాయకులు ప్రదీప్, శ్రీను, రామిరెడ్డిపల్లి ఆనందు, బాధిత మహిళలు పాల్గొన్నారు. ఆర్డీవో అందుబాటులో లేకపోవడంతో వినతిపత్రాన్ని అసిస్టెంట్ అనిల్ కుమార్‌కు సమర్పించి, సంబంధిత ఆధారాలు అన్నీ అందజేశారు.

# షర్మిల రెడ్డి సత్యసాయి జిల్లా పర్యటనను జయప్రదం చేయండి

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్..**



ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లోక్ సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్మిల రెడ్డి తలపెట్టిన కార్యక్రమం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పతకం పరిరక్షణ యాత్ర ఈనెల 4 వ తేదిన షర్మిల రెడ్డి పర్యటన ధర్మవరం నియోజకవర్గం లో ముష్టూరు, కొత్తచెరువు జరగబోయే బహిరంగ సభలో పాల్గొంటున్నారు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఈకార్యక్రమం దిగ్విజయం చేయవలసిందిగా వారు పిలుపునిచ్చారు. భారతదేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ 2006లో మన నాయకుడు స్వర్గీయ వైయస్సార్ ప్రవేశ పెట్టిన కార్యక్రమం ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ ఇది దేశానికే తలమణికంగా ఉందని తెలిపారు. పెదప్రజల జీవితాన్నే మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పట్ల బీజేపీ వైఖరి నశించాలి అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలమీద 40 శాతము ఆర్థిక బారం మోపి ప్రజలను ప్రభుత్వాలను అందకారం లోకి తోస్తూ, ఆర్థిక సంక్షోబాన్ని సృష్టిస్తోంది అని తెలిపారు. విధి విధానాలు లేకుండా పతకాల రూపకల్పనతో విధ్వంసకర పరిపాలన చేస్తోంది అని తెలిపారు. కావున ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి , రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలబడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ధర్మవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రాజశేఖరరెడ్డి అభిమానులు పాల్గొనవలసినదిగా వారు తెలిపారు.

# తిరుపతి లడ్డు కల్తీ వ్యవహారంలో దుష్ప్రచారం తగదు

**-వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లె మీద నరసింహులు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: హిందువుల పవిత్రమైన తిరుపతి లడ్డులో జంతువులకు పదార్థం కలిపారని అప్పటి వైసిపి ప్రభుత్వం, సీఎం వైఎస్ జగన్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ , నాయకులు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లె మీద నరసింహులు విమర్శించారు. సోమవారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వు పదార్థాలు కలవలేదని.. కోర్టులు చెబుతున్న.. కూటమి నేతలు.. వక్రీకరిస్తూ.. పదేపదే.. అప్పటి వైసిపి ప్రభుత్వం పై విష ప్రచారం చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. ఈ విష ప్రచారంపై ప్రశ్నించిన అంబటి రాంబాబును.. టిడిపి నాయకులు.. దాడి చేసి అత్యాయత్నానికి ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారు. గతంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు.. వైయస్ జగన్, వైసిపి నాయకులను నానా దుర్భాషలాడారని.. అయినా ఇలాంటి దృశ్యాలకు పాల్పడలేదన్నారు.వైయస్ జగన్ సీఎం జగన్ గా ఉన్న సమయంలో తిరుమల పవిత్రతకు ఎంతో ప్రాధాన్యమించారని కొనియాడారు. వైసీపీ నాయకులు పై కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ.. కేసులు, బెదిరింపులకు పాల్పడుతోందని... అన్ని వైసీపీ రికార్డులలో ఎక్కుతున్నాయని.. 2029లో వైయస్ జగన్ అధికారంలోకి వస్తే... మళ్లీ.. వైసీపీ బుక్ ఎలా ఉంటుందో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు లబ్బే రాఘవ, తాడిమర్రి నరేంద్ర పాల్గొన్నారు.



# టిడిపి నాయకుల ఆధ్వర్యంలో భక్తాదులకు అన్నదానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలోని సోమవారం అక్కమ్మ పరుష సందర్భంగా టిడిపి నాయకుల ఆధ్వర్యంలో వేలాది మంది భక్తాదులకు అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆశీస్సులతో అక్కమ్మ అమ్మువారిని దర్శించుకునే భక్తాదులు... సుదూర ప్రాంతాల నుంచి వచ్చి.. ఆకలితో ఉండకూడదని.. ప్రతి ఏడాది అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నాయకులు

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల ఉప్పరపల్లి గ్రామంలో గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు బాబు తండ్రి అంజయ్య మృతి చెందాడు , అంజయ్య వైఎస్ఆర్సిపి పార్టీలో చురుగ్గా పనిచేస్తుండే వారిని అతను లేని లోటు కనిపిస్తుందని కన్వీనర్ నిసార్ పేర్కొన్నారు, అంజయ మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే ఉప్పరపల్లి గ్రామానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు, వైసిపి ప్రభుత్వం అంజయ్య కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన తెలిపారు , ఈ కార్యక్రమంలో శేషాద్రి రెడ్డి, రామాంజనేయులు, ఎస్సీ సెల్ తిప్పన్న, అన్సార్, మూర్తి, విజయ్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.